

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 24 | అక్టోబర్ | 2025 | పేజీలు : 21




# పగ్గాలు ఎవరికో...

**డిసిసి పై ఎవరి ధీమా వారిదే!**

**సామాజిక వర్గాల వారీగా లెక్కలు**


**ఎవరి అంచనాల్లో వారు**

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న వారు ఆ పదవి పై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం ఏఐసిసి, పిసిసి పరిశీలకుల బృందం ఉమ్మడి జిల్లాలో పర్యటించి అభిప్రాయ సేకరణ చేసి ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. అధ్యక్ష పదవి కోసం వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. సామాజిక వర్గాల వారీగా లెక్కలు వేస్తూ ఎవరి అంచనాల్లో వారు ఉన్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ జపం చేస్తున్న నేపథ్యంలో మిగతా 2లో..

---

## తేజస్వి పాఠశాలలో విద్యార్థి మృతి

**పాఠశాల ఎదుట తల్లి దండ్రులు, బంధువుల ఆందోళన**



2 లో

## బోర్డులు దాగితే.. భద్రత ఎక్కడ?

**మొక్కల్లో దాగిన బోర్డులు.. ప్రమాదంలో వాహనదారులు!**

**జాతీయ రహదారిపై నిర్లక్ష్యం.. భద్రతకు ముప్పు**

**రూపిరెడ్డిపల్లి వద్ద రహదారి సూచన బోర్డుల దుస్థితి**



3 లో



2 లో

## రేపే నాగుల చవితి

**ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు**

# రేపే నాగుల చవితి

**ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు**



గీసుగొండ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): సంతానం...సౌభాగ్యం... ఆరోగ్యం కోసం జరుపుకునే పండుగ నాగుల చవితి.శనివారం మహిళలు ఆ పండుగ జరుపుకోనున్నారు.పుట్టల వద్దకు వెళ్లి నోములు నోచుకుంటారు. మండలంలోని ఊకల్ హవేలీలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు డా.సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊకల్ హవేలీలో స్వయంభుగా వెలసిన నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుంటే సర్ప దోషాలు,సంతానం ,వివాహ, విద్యా, ఉద్యోగ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈనెల 25న నాగుల చవితిని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు మొదలవుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవాలని కోరారు.

## తేజస్వి పాఠశాలలో విద్యార్థి మృతి

**పాఠశాల ఎదుట తల్లి దండ్రులు, బంధువుల ఆందోళన**



హనుమకొండ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ నయింనగర్‌తేజస్వి స్కూల్లో సుర్జీత్ ప్రేమ్ (9) అనే విద్యార్థి గురువారం పాఠశాలలోనే చనిపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. యాజమాన్యం తీరు వల్లనే విద్యార్థి చనిపోయాడని ఆరోపించారు. పాఠశాలపై బంధువులతో పాటు విద్యార్థి సంఘాల నేతలు గురువారం సాయంత్రం దాడి చేశారు. రాళ్లదాడి చేయడంతో ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. యజమాన్యంపై ఆందోళన కారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల వద్ద బందోబస్తు పోలీసులు కల్పిస్తున్నారు. చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులకు భరోసా కల్పించడం లేదంటూ బంధువులతో పాటు విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత నెలలో కూడా ఈ పాఠశాలలో చదివే విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు.



# పగ్గాలు ఎవరికో...

మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి జిల్లాలో బీసీ కాన్సెప్ట్ ఏ మేరకు పని చేస్తుంది అన్నది అసక్తికరంగా మారింది.

## ఎవరి ధీమా వారిదే...

ఉమ్మడి జిల్లాలో డిసిసి అధ్యక్షుల ఎంపికకు పార్టీ అధిష్టానం పెద్ద కసరత్తే చేయాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గతంలో మాదిరిగా కాకుండా ఈ సారి డిసిసి అధ్యక్షుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధిష్టానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో దరఖాస్తులు చేసుకున్న ఆశావహులు తమకు ఏ మేరకు ఛాన్స్ ఉందన్న దానిపై అంచనాలు వేసుకుంటున్నారు. అధ్యక్షుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం యూనిట్ గా తీసుకొని సామాజిక వర్గాల వారీగా అధ్యక్షులను ఎంపిక చేస్తుందా , ఉమ్మడి జిల్లా యూనిట్ గా తీసుకొని ఎంపిక చేస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారిందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. అయితే రాష్ట్ర స్థాయిలో సామాజిక వర్గాల వారీగా చూస్తే జిల్లాలో ఎలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. మరో వై పు ఉమ్మడి జిల్లా యూనిట్ గా తీసుకుంటే ఎవరికి ఛాన్స్ దక్కుతుందనే దానిపై లెక్కలు వేస్తున్నారు. అయితే అధిష్టానం గతంలో ఎవరికి అవకాశం దక్కింది ఇప్పుడు ఆశావహులు పార్టీలో ఎప్పటి నుంచి ఉన్నారు. ఏ మేరకు పని చేస్తున్నారనే కోణంలో పరిశీలిస్తే ఎవరికి అవకాశం దక్కుతుందనేది వేచి చూడాల్సి ఉందని నేతలు పేర్కొంటున్నారు.

# ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలి



**సేవా దృక్పథంతో పనిచేయాలి**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**

**పోలీస్ సిబ్బందికి మేమెంటో లు అందజేసిన ఎస్పీ**

**జిల్లా క్రైమ్ మీటింగ్ ఘనంగా నిర్వహణ**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశించారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా క్రైమ్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నమోదైన క్రిమినల్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. పెండింగ్లో ఉన్న కేసులు, మహిళా భద్రత, సైబర్ నేరాలు, అక్రమ రవాణాలు, గంజాయి నియంత్రణ చర్యలు మరియు ప్రజా శాంతి భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించారు.ప్రతి అధికారి నుండి వారి పరిధిలోని కేసుల వివరాలు తెలుసుకొని, దర్యాప్తు వేగవంతం చేయాలని, న్యాయం జరుగేలా ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే చట్టం అమలులో కఠినంగా ఉండడమే కాకుండా, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఇటీవల జిల్లాలో రైతుల కోసం నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమం విజయవంతంగా, ప్రశాంతంగా జరిగేలా కృషి చేసిన పోలీస్ అధికారులకు ఎస్పీ మెమెంటోలు మరియు శాలువాలు కప్పి ప్రత్యేకంగా అభినందించారు.





# బోర్డులు దాగితే.. భద్రత ఎక్కడ?

**మొక్కల్లో దాగిన బోర్డులు.. ప్రమాదంలో వాహనదారులు!**
**జాతీయ రహదారిపై నిర్లక్ష్యం.. భద్రతకు ముప్పు**
**రూపిరెడ్డిపల్లి వద్ద రహదారి సూచన బోర్డుల దుస్థితి**





రేగొండ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): మొక్కల్లో దాగిన స్పీడ్ లిమిట్ బోర్డులు వాహనదారులను ప్రమాదంలోకి నెడుతున్నాయి. పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారి (ఎన్హెచ్-353సి)పై రూపిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో సైన్బోర్డులు పొదలతో పూర్తిగా కప్పబడి కనిపించని స్థితిలో ఉన్నాయి. స్పీడ్ లిమిట్, హెచ్చరిక సూచన బోర్డులు చెట్లతో కప్పబడడంతో వాహనదారులు వేగ పరిమితి తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ వేలాది వాహనాలు వేగంగా వెళ్లే ఈ రహదారిపై సూచన బోర్డులు కనిపించకపోవడం ప్రమాదాలకు దారి తీస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వర్షాకాలంలో రహదారి పక్కన పెరిగే పొదలను క్రమం తప్పకుండా తొలగించకపోవడం వల్ల ఈ దుస్థితి తలెత్తిందని వారు తెలిపారు. రహదారిపై ప్రయాణించే ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, పొదలను తొలగించి బోర్డులు స్పష్టంగా కనిపించేలా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్ష సమావేశం

**తొర్రూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్**



తొర్రూరు అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): రైతుల వరి ధాన్యం కేంద్రాలపై స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అధికారుల కు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గురువారం ఈ సందర్భంగా తహశీ ల్దార్ మాట్లాడుతూ – ప్రతి రైతు వరి ధాన్యం కేంద్రానికి వచ్చిన తేదీని తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. తగినంత గన్నీ సంచులు ముందుగానే సిద్ధంగా ఉంచాలని, వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు, చెక్క పొదలు అన్ని పిపిసి కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, టెంట్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మద్దతు ధర వివరాలు రైతులకు స్పష్టంగా తెలియజేసేలా బోర్డులు ప్రదర్శించాలని, పిపిసి సెంటర్ ఇన్చార్జిలు తమ కేంద్రాలను వదిలి వెళ్లకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. తూకం వేసిన తరువాత ధాన్యం సంచుల రవాణా కోసం వాహన కాంట్రాక్టర్ ద్వారా తగినన్ని వాహనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. దొడ్డువడ్ల ధాన్యాన్ని, సన్న వడ్ల ధాన్యాన్ని, కొనుగోలు కేంద్రంలోని వేర్వేరుగా ఉంచేలా ఏర్పాట్లు చేయాలని, ప్రతి పిపిసి కేంద్రంలో తగినంత మంది కార్మికులు ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి రామనర్సయ్య, ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్, సీఈఓ మురళి, డిటీ, ఆర్ఐ, జి.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు మండల కల్లుగీత కార్మికుల సంఘం నూతన కమిటీ ఎంపిక

**కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న**
**నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పల్లె దయాకర్ గౌడ్, దీకొండ మధు గౌడ్**



తొర్రూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం కల్లుగీత కార్మికులకుఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న, అన్నారు. మండల కేంద్రంలోని చాం బర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కేజీ కేఎస్ 5వ,మండల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా హాజరైనగునిగంటి మోహన్, గౌని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని, గీత కార్మికులకు రావలసిన ఎక్స్ గ్రేషియా 20 లక్షలు,ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్రేషియా నిధులను వెంటనే అందేలా చూడాలని,గీత కార్మికులకు మోటార్ సైకిల్ లను,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం మొదటి నుండి కార్మిక సంఘం చేసిన పోరాటాలను ప్రతి ఒక్క గౌడ బిడ్డ గుర్తుపెట్టుకుని ఏమాత్రం తగ్గకుండా అదే స్ఫూర్తిని తర్వాత తరానికి అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలలో ఉన్న గౌడ బిడ్డలు వారి యొక్క సత్తా చాటుకునే రోజులు వచ్చాయని ప్రతి ఒక బిడ్డ కలిసికట్టుగా కల్లుగీత కార్మిక సంఘం ఐక్యతను ప్రభుత్వానికి చాటి చెప్పేలా చూడాలని ఉన్నారు. కేజీకేఎస్ కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్నప్పటికీ దానిని బలోపేతం చేయడానికి నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా చేయాలని, ప్రతి గౌడ కుటుంబానికి ఒక కొడుకులా ముందుండిఅన్ని విధాలుగా అండగా నిలబడి కాపాడుకోవాలని అన్నారు.సమావేశం అనంతరం తొర్రూర్ మండల కేజీ కేఎస్ నూతన కమిటీని ప్రకటించారు అధ్యక్షులు గా పల్లె దయాకర్ గౌడ్, గౌరవ బొలగాని మురళి గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ చీకటి రమేష్ గౌడ్, దీకొండ సురేష్, ,కార్యదర్శి దీకొండ మధు,సహాయ కార్యదర్శి మొగుళ్ల సంపత్, కోశాధికారిగా పులి సతీష్, సభ్యులుగాక కమ్మగాని బిక్షం, మల్లయ్య, దీకొండ సురేష్, రమేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ అశోక్ లను ప్రకటించారు..

## దళితుడి పై దాడి చేసిన వ్యక్తి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్**



తొర్రూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండల సిపిఎం నాయకుడు కొమ్మనబోయిన యాకయ్య, ఆయన భార్య పుష్ప పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయబడింది. స్థానిక పట్టణ కేంద్రానికి చెందిన వేర్పుల మహేష్ అనే వ్యక్తి అన్నారం రోడ్డు వద్ద ఉన్న టిఫిన్ సెంటర్ సమీపంలో అప్పు తీసుకున్న వ్యక్తితో ఫోన్లో మాట్లాడుతుండగా, ఆ సమయంలో అక్కడికి వచ్చిన కొమ్మ నబోయిన యాకయ్య, ఆయన భార్య పుష్ప మహేష్ను మా గురించే మాట్లాడుతున్నావా? అని ప్రశ్నిస్తూ దాడికి పాల్పడి నట్లు, అలాగే కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. వేర్పుల మహేష్ పిర్యాదు మేరకు తొర్రూరు పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.

## మల్లారం లో ఉపాధి పనుల కోసం గ్రామ సభ




మల్హర్, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం మల్లారం గ్రామ ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ ఏఓ శ్రీజ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యదర్శి చేలకల రాజు యాదవ్ అధ్యక్షతన ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఉపాధి హామీ పనుల పై గ్రామ సభ నిర్వహించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనుల గుర్తింపుకై గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సుష్మ, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

**మున్నూరుకాపు పటేల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మహబూబాబాద్ మున్నూరుకాపు పటేల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు పిట్టల రామారావు మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల పెన్నిధి కొండా మా అండ అని అన్నారు. అభ్యుదయ భావజాలంతో ఉత్తర తెలంగాణలో గొప్ప నాయకునిగా ప్రజల మనిషిగా కొండా పేరుగాంచారని కొనియా డారు. రాజకీయంగా ఎన్ని వొడుదొడుకులు ఎదురైనా ప్రజల అండదం డలతో ముందుకెళ్తున్న లీడర్ అని ప్రశంసించారు. పెత్తందారీ భావజా లాన్ని తుత్తునియలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పలు పంచుకుంటున్న కొండా మురళి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సుతారపు వెంకటనారాయణ, సంఘ వ్యవస్థాపకులు శంతన్ రామరాజు, పిట్టల శ్రీకాంత్, శిరంశెట్టి రఘు, రావిశెట్టి చంద్రశేఖర్, బోళ్ల జగ్గయ్య, పిట్టల చంద్రశేఖర్, కూన వేణు, గౌని యాకన్న,మార్నేని వేణు తదితరులు పాల్గొన్నారు.



## జీ+1 తరహా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగం గా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపు ను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందిపట్టణ ప్రాంతాల్లోచిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ+1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారుగ్రౌండ్ఫ్లోర్లో 400 చదరపు అడుగుల నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందని తెలిపారు.కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని,కిచెన్, బాత్రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.గ్రౌండ్ఫ్లోర్లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారు. ఇప్పటివరకు 5793 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో4950 గ్రౌండింగ్ అయ్యాయని, 2322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్,25 గృహాలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయినట్టు తెలిపారు. జనగామ టౌన్ కు సంబంధించి 318 ఇల్లు మంజూరు కాగా, 259 గ్రౌండింగ్ అయ్యాయని, ఇద్దరు లబ్ధిదారులు అలాగే స్టేషన్ ఘనపూర్ లో ముగ్గురు లబ్ధిదారులు జీ +1 నిర్మాణమ్ కి దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు 77 కోట్ల 28 లక్షలు లబ్ధిదారులకు చెల్లించామన్నారు.

# నిర్ణీత సమయంలో మేడారం పనులు పూర్తి చేయాలి

### అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

తాడ్వాయి అక్టోబర్ 23మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెల ఆవరణలో అభివృద్ధి పనులలో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి .ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని ఆదేశించారు.అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ ఆండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్,ఎండోమెంట్



అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

### నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచనలు

### పూర్తయిన లబ్ధిదారులను అభినందించిన రాహుల్ శర్మ

### పాఠశాల, నర్సరీ సందర్శించి మౌలిక సదుపాయాలపై సమీక్ష

రేగొండ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ గ్రామం లింగాలలో గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని గృహనిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, పనుల పురోగతిని సమీక్షించారు. హౌసింగ్ పీడీ లోకిలాల్ వివరాల ప్రకారం గ్రామంలో మొత్తం 50 ఇళ్లు మంజూరై, అందులో 7 ఇళ్లు పూర్తిగా, 21 ఇళ్లు స్లాబ్ దశలో, 8 ఇళ్లు రూఫ్ లెవెల్ వరకు పూర్తయ్యాయి. ఈ పురోగతిని ప్రశంసించిన కలెక్టర్, ప్రతి లబ్ధిదారుడు సమయానికి ఇల్లు పూర్తిచేసుకొని బిల్లు పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరువాత లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడిన రాహుల్ శర్మ, ఇసుక అందుబాటు, సామాగ్రి సరఫరా, ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు.





#### పాఠశాల, నర్సరీ పరిశీలన :

గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలపై సమీక్ష చేపట్టారు. అనంతరం గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించి, ఇందిరమ్మ ఇళ్లు పూర్తిచేసుకున్న ప్రతి లబ్ధిదారునికి 10 మొక్కలు పంపిణీ చేయాలని, పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాముకు సూచించారు. అదేవిధంగా 2025-26 సంవత్సరానికి నర్సరీ ఏర్పాటు కోసం ముందస్తు సన్నాహాలు ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ లోకిలాల్, హౌసింగ్ డీఈఈ శ్రీకాంత్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, హౌసింగ్



ఏఈ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

## చిన్నగూడూర్ లోపాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు తనిఖీ

## ఉగ్గంపల్లిలో పిహెచ్సి తనిఖీ

మహబూబాబాద్(చిన్నగూడూర్), అక్టోబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.చిన్న గూడూరు మండలం లోని కె.జి.బి.వి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడీ సెంటర్ ను, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కె.జి.బి.వి, జిల్లా పరిషత్ పాఠశాలలను పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, కిచెన్ షెడ్, స్టోర్ రూంను పరిశీలించి వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు.



తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణం లో ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను, పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలని, విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. పాట్యాంశాలలోని పలు అంశాలపై ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి



వివరాలను అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించే భోజనం పరిశుభ్రంగా ఉండాలని, చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు, నిలువ చేసే ఫ్రీజర్స్, వ్యాక్సిన్ నిల్వ పద్ధతులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మందుల రికార్డులను పరిశీలించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, పి.హెచ్.సి వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కమ్యూనిటీ హాల్ నిర్వహణ బల్దియాదే

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ లను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

## కొన్ని కమ్యూనిటీ హాల్ లను వార్డు అధికారుల కార్యాలయాలకు కేటాయింపు

వరంగల్ టౌన్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: నగరం లోని ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ నిర్వహణ బల్దియదేనని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన అన్ని కమ్యూనిటీ హాల్ లను వెంటనే స్వాధీనం చేసుకొని ఇకపై బల్దియా అధికారులే నిర్వహణ చేయాలని కమిషనర్ సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాల్లో, ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాల్ లను ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కమిషనర్ ఈ చర్యకు ఆదేశించారు. నగర పరిధిలో సుమారుగా 60-80 చిన్న పెద్ద కమ్యూనిటీ హాలు ఉన్నాయని వీటిలో సగానికి పైగా బల్దియా అధికారుల చేతిలో ఉన్నాయని మిగిలిన కొన్ని కమ్యూనిటీ హాల్ లను ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారని తమ దృష్టికి రావడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా వారు ఇవి తమవే అంటూ దబాయిస్తున్నారని కొన్ని సందర్భాల్లో ఇట్టి కమ్యూనిటీ హాల్ ల యందు చిన్న చిన్న వేడుకలు నిర్వహించుకోవడానికి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తనకు ఫిర్యాదులు అందాయని కమ్యూనిటీ హాల్ లపై దృష్టి సారించడం జరిగిందని ఇట్టి పర్యవేక్షణ కోసం టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సిటీ ప్లానర్ తో పాటు ఇతర విభాగాల అధికారులకు సర్కిల్- 2 డిప్యూటీ కమిషనర్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు, ప్రతి సర్కిల్ పరిధి లోని అన్ని కమ్యూనిటీ హాల్ ల వివరాలను తీసుకురావాలని ఆదేశించారు. అధికారులు జాబితాను రూపొందించి తనకు అందజేశారని నగరం లో



ఎక్కడ ప్రైవేట్ వ్యక్తులు ఆధీనంలో ఉన్న కమ్యూనిటీ హాలు లను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఇకపై నిర్వహణ అంతా డిప్యూటీ కమిషనర్లు చూసుకోవాలని ఆదేశించడం జరిగిందని, ఇందులో భాగంగా గురువారం హనుమకొండ టీఎన్జీవోస్ కాలనీలోని రోజ్ గార్డెన్ ను టౌన్ ప్లానింగ్ అధికారులు డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో అట్టి గార్డెన్ ను స్వాధీనం చేసుకొని బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక పై ఈ కమ్యూనిటీ హాల్ ల నిర్వహణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఉంటుందని ఎవరైనా హాల్ బుకింగ్ చేసుకోవాలనుకుంటే ఆన్ లైన్ లో చేసుకోవచ్చని ఒక ఫంక్షన్ కి రూ. 20 వేల ల తో పాటు అదనంగా విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. దీనితో పాటు మిగిలిన కమ్యూనిటీ హాల్ లను మరో రెండు రోజుల్లో స్వాధీనం చేసుకొని కొన్ని కమ్యూనిటీ హాల్ ల యందు వార్డు కార్యాలయాలను నిర్వహించాలని ప్రతి వార్డు ఆఫీసర్ ఈ వార్డు కార్యాలయంలో విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు.



# ఇండ్ల నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు

## ఇందిరమ్మ ఇండ్లను సత్వరం పూర్తి చేయాలి

## ముచినిపర్తిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

చిట్యాల, అక్టోబర్ 23 మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇండ్లను సత్వరం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికా రులను ఆదేశించారు. గురువారం చిట్యాల మండలంలోని ముచినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రగతిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేందుకు స్వయం సహాయక సంఘాలు ద్వారా రుణాలు అందజేయాలని



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డిఏ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ను కలసి ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని దశల వారిగా నిధులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. పనులు ఎందుకు జరగట్లేదు అని లబ్ధిదారులను అడగగా పండుగకు వెళ్లారని లబ్ధి దారులు తెలుపగా మేస్త్రీలను పిలిపించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. మంచిగా ఇల్లు కట్టుకుంటున్నారని చివరి దశలో ఉందని మిగిలిన పనులను కూడా త్వరం పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం గ్రామంలో 45 ఇండ్లు మంజూరు కాగా 25 గ్రౌండింగ్ అయ్యాయని పెండింగ్ ఉన్న ఇండ్లు నిర్మాణం చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు, తదితర అంశాలపై గృహ నిర్మాణశాఖ, డిఆర్డిఓ, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట గృహ నిర్మా ణ శాఖ పీడీ లోకిలాల్, తహశీల్దార్ ఇమామ్ బాషా షేక్, ఎంపీడీవో జయశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, జిపిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న మహబూబాబాద్ లో జాబ్ మేళ

## జిల్లా ఉపాధి అధికారి టి. రజిత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 25 న మహబూబా బాద్ జిల్లా ఉపాధి కార్యాల యంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత గురు వారం ఒక ప్రకటనలో తెలి పారు. మరీనా పెయింట్ ప్రైవేటు లిమిటెడ్, కరీంనగర్, కంపెనీలో ఖాళీగా ఉన్న అడ్మిన్



మేనేజర్, అకౌంట్స్, టెలికాలర్, స్టోర్ ఇంచార్జ్, హెచ్.ఆర్.టీమ్, డేటా ఎంట్రీ, లీగల్ టీమ్, ఆఫీస్ సబార్డినెట్ తదితర పోస్టులకు అర్హత కల్గిన 18-35 వయసు గల స్త్రీ,పురుష అభ్యర్థులు అర్హులన్నారు. ఈ నెల 25 ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు జిల్లా కలెక్టరేట్ లోని ఎంప్లాయ్మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని అన్నారు.

# అద్భుతమైన వాస్తు కళ గల చారిత్రాత్మక
# దేవాలయం వేయి స్తంభాల గుడి

## ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా



హనుమకొండ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: అద్భుతమైన వాస్తు కళ గల చారిత్రాత్మక దేవాలయం వేయి స్తంభాల గుడి అని ఉత్తర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులర్ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా అన్నారు. గురువారం వరంగల్ లోని కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ , హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ , వరంగల్ కలెక్టర్ సత్య శారద, జీడబ్ల్యుయంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి పుష్ప గుచ్ఛము తో ఆహ్వానం పలికారు. మొదటగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్లు హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. పూజారులు మహా రుద్రాభిషేకం రుద్రేశ్వర స్వామివారికి జరిపించి , వేద పండితులచే ఆశీర్వచనం జరిపించారు. కాకతీయుల కళ చతురతను చూసి అబ్బురపడ్డారు. చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ కాకతీయుల సామ్రాజ శిల్పుల పనితనానికి మచ్చుతునకగా భావితరాలకు నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంతటి ప్రసిద్ధి గల కాకతీయుల వంశానికి చెందిన వేయి స్తంభాల గుడిని దర్శించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. అనంతరం భద్రకాళి భవాని మాత



ఆలయాన్ని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేష పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేష ఆశీర్వచనం జరిపించారు. తదనంతరం వరంగల్ లోని ప్రసిద్ధి చెందిన ఓరుగల్లు కోటలో ఉన్న కాకతీయ కీర్తితోరణాలు, ఏకశిల గుట్ట, గుండుచెరువు, ఖుష్ మహల్ ను సందర్శించారు. స్వయంభూశివాలయంలో పంచామృతం తో అభిషేకాలు నిర్వహించారు. అక్కడ ఉన్న గైడ్ సూర్య కిరణ్ వివరిస్తూ చరిత్ర ప్రకారం ఈ కోటకు మూడు ప్రాకారాలు ఉన్నాయని , ఆ ప్రాకారాల అవశేషాలు ఇప్పటికి కూడా చూడవచ్చని , మొదటి ప్రాకారం మట్టితో చేసినది దీనిని ధరణి కోట అని పిలుస్తారని వివరించారు . ఇది 20 అడుగుల ఎత్తు ఉంటుందని , రెండవ ప్రాకారములో ఉన్నది రాతి కోట గ్రానైటు రాళ్ళతో నిర్మితమైనదని గైడ్ చెప్పారు . రాతి కోటకు పెద్ద పెద్ద ఏకశిలా రాతి ద్వారాలు ఉన్నాయని ఈ ద్వారాల ఎత్తు 30 అడుగులు ఉండి ఏకశిల నిర్మితమైనవి అని తెలిపారు . కోట ద్వారం మీద కీర్తి తోరణాలు ఉన్నాయని తెలిపారు. ఈ కీర్తి తోరణాలు ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఆధికారిక చిహ్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. తదనంతరం చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర గల వరంగల్ ను సందర్శించడం సంతోషంగా ఉందని , కాకతీయులు నిర్మించిన స్మారక కట్టడాల్లో కోటలు, సరస్సులు, దేవాలయాలు, రాతి ద్వారాలు పర్యాటక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు .ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జీడబ్ల్యుయంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి శాలువ , మెమొంటోతో ఇరువురిని సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వి . మోహన్ రావు , టి . మధుసూదన్ ,సి . ప్రభాకర్ , హన్మకొండ ఎస్ఈ పి .మధుసూదన్ రావు , వరంగల్ ఎస్ఈ కె . గౌతమ్ రెడ్డి , డి .ఈ లు సాంబరెడ్డి , మల్లికార్జున్ , భాస్కర్ , ఏ.డి.ఈ పి.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కొండా మురళి

## మాజీ ఎంపీ - పసునూరి దయాకర్



వరంగల్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) పేదల పక్షపాతి,బడుగు వర్గాల ఆశా జ్యోతి కొండా మురళీధర్ రావ్ అని మాజీ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు.గురువారం ఊర్సు సి ఆర్ సి సెంటర్ కూడలి వద్ద కొండా మురళి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్ హాజరై కేక్ కట్ చేశారు.అనంతరం 300 మందికి చికెన్ బిర్యానీ ప్యాకెట్లు అందచేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు అండగా కొండా దంపతులు ఉంటారని, పేదల ఆశాజ్యోతి,కార్యకర్తల అభిమాన నాయకుడు కొండా మురళీధర్ రావు అని అన్నారు.జన్మదిన వేడుకలకు తరలివచ్చిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా కొండా దంపతులు అండగా ఉంటారని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ నాయకులు కొండా శ్రీనివాస్ పటేల్,గడ్డం యుగంధర్ గౌడ్,వంచనగిరి రాజు, సాంబశివరావ,నాగపురి వెంకటేశ్వర్ గౌడ్,రామస్వామి ,రవి,నవీన్, ఎండి సాయిర్,నాగేశ్వరరావు,వనం శేఖర్,మైనార్టీ మహిళలు, కొండాఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూనివర్సిటీ జువాలజీ
# నూతన విభాగాధిపతికి శుభాకాంక్షలు



వరంగల్ లీగల్ అక్టోబర్ 23 :మేజర్ న్యూస్ (సూర్య)కాకతీయ యూనివర్సిటీ జువాలజి విభాగం నూతన విభాగాధిపతి గా నియమితులైన ప్రొఫెసర్ వై వెంకయ్యకు గురువారం శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె బిక్షాలు, న్యాయవాది టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వేముల రమేష్, పరిశోధక విద్యార్థి (స్కాలర్) నన్నేబోయినరవియాదవ్, ఎమ్మెస్ఓ పబ్లికేషన్స్ అధినేత వేముల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి పోరా చికిత్స శిబిరం



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్: ములుగుజిల్లా వెంకటాపురం మండలంజిల్లా అధికారులు ఆదేశాల మేరకుప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరా పరిధిలో నిర్వహించింది ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరికాల వెంకటాపురం సబ్ సెంటర్ పరిధిలోగల శివాపురం లో కంటి పరీక్షల కొరకు సర్వే నిర్వహించడం జరిగింది.ఏటూరి నాగారంలో ఉచిత కంటి పోరా చికిత్స శిబిరం నిర్వర్తించినందున గ్రామాలలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తో సర్వే నిర్వర్తించి సమస్య ఉన్న వారిని గుర్తించి బుధవారం నుండి మంగళవారం వరకు సమయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత కంటి పోరా చికిత్స



శిబిరం నిర్వహించబడును కంటి శుక్లాలు. పోరా గలవారికి మాత్రమే ఆపరేషన్ చేయబడును ఆదివారం నుండి గురువారం వరకు నిర్వహించబడును. శిబిరానికి వెళ్లేవారు ఆధార్ కార్డు జిరాక్స్ ఫోన్ నెంబర్



తీసుకెళ్లగలరని గ్రామాలలో గ్రామస్తులకు తెలియజేయడం జరిగిందిదానితో పాటు అన్ని సబ్ సెంటర్స్ లో ఫోర్త్ రౌండ్ ఎన్ సి డి. స్కానింగ్ చేస్తున్నారు. బీపీ షుగర్ లను కొత్తగా స్కానింగ్ బీపీ షుగర్స్, ఉన్నవాళ్ళకి రిజిస్ట్రేషన్ చేసి మెడిసిన్ అందజేయడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో అజ్మీర జ్యోతి ఎం.ఎల్ హెచ్ పీ సూపర్వైజర్ యాకమ్మ పి హెచ్ ఎన్ కోటిరెడ్డి. హెచ్ ఈ ఓ. భారతి ఏ ఎన్ ఎం .వైద్య సిబ్బంది .ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# పత్తి పంట కొనుగోలు చేసేందు కు 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**కనీస మద్దతు ధర పై పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్**

**పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.2025-26 ఖరీఫ్ సీజన్లో మహబూబాబాద్ జిల్లాలో 84 వేల 718 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 6 లక్షల 14 వేల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని అన్నారు.కనీస మద్దతు ధర రూ.8110/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే మహబూబాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక జిన్నింగ్ మిల్లు, కేసముద్రం మూడు జిన్నింగ్ మిల్లులు, తొర్రూరు మార్కెట్ యార్డ్ రెండు జిన్నింగ్ మిల్లులు, మొత్తం 6 పత్తి కొనుగోలు కేంద్రాలు₹ ప్రారంభించనున్నట్లు తెలిపారు.పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొావాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లీంక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్నింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని సూచించారు.పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని సూచించారు. అలాగే కపా స్ కిసాన్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే పత్తి అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి , జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, అసిస్టెంట్ రవాణా శాఖ అధికారి సాయి చరణ్, మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





కాజీపేట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గురువారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలి

**చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె**

**పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్**

**విద్యార్థులకు ఆయుధాల ప్రదర్శన**





భూపాలపల్లి,సూర్య ప్రతినిధి అక్టోబర్ 23 మేజర్ న్యూస్:పోలీసుల త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలని చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు.పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా భూపాలపల్లిలో ఘనంగా ఓపెన్ హౌస్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఆదేశాలతో నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లాలోని 7 పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు వారికి పోలీస్ విధులు, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగం, డాగ్ స్క్వాడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఎలా ఇవ్వాలి, విచారణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాలను కూడా వివరించారు. కొన్ని సాంకేతిక పరికరాల వినియోగాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో రూపంలో చూపించారు.డయల్ 100 విధానం, కాల్ అందిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే, విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై సవివరంగా వివరించి మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏకే-47, ఎస్ఎల్ఆర్, క్బాన్, 9 ఎం ఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ కిట్లు, స్పీడ్ లేజర్ గన్, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిరోధక పరికరాలు వంటి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి,డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్ గౌడ్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలి



**రాబోయే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి**

**ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలి**

**ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్23, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచడానికి, హాజరు శాతాన్ని పెంచడానికి ఎం.ఈ.ఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎం లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్ ) నైపుణ్యాలపై దృష్టి సారించి, ప్రత్యేక పఠన మెరుగుదల ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడం, అక్షరాస్యతను అభివృద్ధి చేయాలని అన్నారు.పదవ తరగతి ఫలితాల్లో ఇంతకు ముందు సంవత్సరంలో పేలవమైన పనితీరును కనబరిచిన పాఠశాలలపై దృష్టి పెట్టి ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని,రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఉపాధ్యాయులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని అన్నారు. ఎం.ఈ.ఓ లు మండలంలోని ప్రతి పాఠశాలను ఖచ్చితంగా సందర్శించిప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి, రికార్డు పరంగా అన్ని అంశాలపై చర్చించాలని, విద్యార్థులకు బోధనా పద్దతులను, సందేహాల నివృత్తి, విద్యార్థుల హాజరు శాతం మెరుగుదల వంటి అంశాలపై సమావేశాలు నిర్వహించి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అందుకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు.ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై ఎప్పటికప్పుడు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మంచి ఫలితాలను రాబట్టేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులను ప్రతి సబ్జెక్టులో ఉత్తములుగా తీర్చిదిద్దాలని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుడితో శిక్షణ ఇప్పించి విద్యార్థి యొక్క సందేహాలను నివృత్తి చేసి ప్రతిభావంతునిగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో సబ్జెక్టుల వారిగా ప్రత్యేక ప్రతిభా పాఠవాలు కలిగిన ఉపాధ్యాయులతో పాఠాలు భోదించి విద్యార్థుల పఠన సామార్థ్యాన్ని పెంచాలన్నారు, సందేహాలను నివృత్తి చేయాలన్నారు.అంతకు ముందు సంవత్సరం ఉత్తీర్ణతలో వెనుకబడిన పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి పాఠశాల పై ఎం.ఈ.ఓ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభా పాఠవాలను సమయానుకూలంగా ఒక ప్రత్యేకమైనటువంటి సందర్భాలలో ప్రతి ఒక్క విద్యార్థికి తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, ఎం.ఈ.ఓ లు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.



## పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ లను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**హరిత కాకతీయ హోటల్ లో పుష్పగుచ్ఛం అందజేత**



హనుమకొండ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: నగర పర్యటనకు విచ్చేసిన పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ లు విశ్వజిత్ ఖన్నా, అరవింద్ కుమార్ లను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

# కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



నల్లబెల్లి(దుగ్గొండి), అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఉత్పత్తులను కనీస మద్దతు ధరకు సులభంగా , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. గురువారం వరంగల్ జిల్లాదుగ్గొండి మండలంలోని ముద్దునూరు, బంధంపెల్లి, గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ , భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నాయని పేర్కొన్నారు. ఆధార్ నంబర్తో స్వీయ-నమోదుతో పాటు మార్కెట్లో రద్దీని తగ్గించడానికి , క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు. ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్ను డౌన్లోడ్ చేసుకుని యాప్లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలని తెలిపారు.పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన పత్తి కి మంచి మద్దతు ధర 8110 వస్తుందని పేర్కొన్నారు. పత్తి ఏరడానికి కాటన్ బ్యాగ్స్, పాత చీరలు వాడాలని, ప్లాస్టిక్ సంచులు వాడరాదని తెలిపారు. అనంతరం అంగన్వాడీ సెంటర్స్, ప్రైమరీ స్కూల్స్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ , నర్సంపేట ఎడిఏ దామోదర్ రెడ్డి , మాధవి , ఏఈఓ లు హనుమంతు, విజయ్, రాజేశ్ ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.





# ఫ్రీజింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలి

### దళిత బంధు సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి రామన్న డిమాండ్



మల్హర్, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : ఫ్రీజింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి రామన్న డిమాండ్ చేశారు. గురువారం చిన్నతూండ్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ధనవంతులను చేయాలనే దృక్పథంతో ఏర్పాటు చేసిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరు గార్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మానిఫేస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దళిత బంధు పథకం పేరును అంబేద్కర్ అభయహస్తం పథకం పేరును ప్రకటించి నేటికీ రెండేళ్ల గడుస్తున్నా పథకం అమలు కు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దళితులను మోసం చేయడమేనని అన్నారు. దళితులను లక్షాధికారులను చేయాలనే సదుద్దేశంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడతగా హుజురాబాద్ లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేశారని తెలిపారు. ఆ తర్వాత రెండో విడత దళిత బంధు పథకం అమలు చేస్తున్న క్రమంలో ఎన్నికల కోడ్ అమలు కావడంతో కలెక్టర్, ఈడీ ఖాతాలో దళిత బంధు నిధులు విడుదల కాలేదన్నారు. దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు బట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లను కలిసి విన్నవించిన ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన ఫ్రీజింగ్ లో ఉన్న దళిత బంధు నిధులు విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు పులిగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

### ఈ సంవత్సరం నేరాల సంఖ్య తగ్గింది

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):పోలీసు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద గా ప్రవర్తించాలని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సీపీకి జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పూలమొక్కను అందజేసి



ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు స్టేషన్ లోని పలు రికార్డుల పరిశీలించడం జరిగింద న్నారు.అదేవిధంగా కేసుల పురోగతిపై పోలీసు అధికారులతో సమీక్ష చేయడం జరిగిందని తెలిపారు.జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేయడం జరిగిందన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం నేరాల సంఖ్య తగ్గిందన్నారు.నేరాలపై అలాగే



మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలపై తమ సిబ్బంది గ్రమాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్,స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమాశర్మ, సీఐ వేణు, ఎస్సైలు వినయ్ కుమార్,రమేష్,రాజేష్,మనీషా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మేకల అశోక్ (అప్పి) స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కాటారం, అక్టోబర్ 23, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో సీనియర్ క్రీడాకారుడు మేకల అశోక్ (అప్పి) స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను జిసిఏ (గారెపల్లి క్రికెటర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిసిఏ సభ్యులు మాట్లాడుతూ మేకల అశోక్ చాలా మంచి క్రికెట్ క్రీడాకారుడు అని, చిన్నవయసులో అప్పి క్రికెట్ ఆడుతుండగా అతని ఆటను చూసి చాలా నేర్చుకున్నామని మాలాంటి చాలామంది క్రీడాకారులకు క్రికెట్ పట్ల అవగాహన కల్పించిన గొప్ప క్రికెట్ క్రీడాకారుడు అని తెలిపారు. మేకల అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరంమని మేకల అశోక్ ఒక గొప్ప క్రికెట్ క్రీడాకారుడు వారి పేరు తో ఇలా క్రికెట్ టోర్నీ పెట్టడం చాలా బాధాకరం మని వారిని గుర్తుచేసుకున్నారు. తోటి క్రీడాకారుని అకాల మరణం మమ్మల్ని ఎంతగానో కలిచి వేసిందని వారు భౌతికంగా మా నుండి దూరమైన క్రీడాకారుల మనసులో వారు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేస్తూ అంతకముందు



వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చీమల సందీప్, అంగజాల అశోక్ కుమార్, పెండ్యాల రంజిత్ కుమార్, చీమల రాజు, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డీజీపీ కార్యాలయం ముట్టడి

### గోరక్షకులపై దాడి చేసిన ఎంఐఎం నాయకుడు, అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్

ములుగు క్రైమ్ అక్టోబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపు మేరకు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ డీజీపీ ఆఫీస్ దగ్గర నిరసనకు వచ్చిన బిజెపి నాయకులను, కార్యకర్తలను ఎక్కడికి అక్కడ అరెస్టులు చేసి అఫ్జల్ గంజ్ పోలీస్టేషన్ కు తరలించడం జరిగింది .ఈ నియంతృత్వ నియంత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో మతోన్మాద అల్లర్లను ప్రేరేపిస్తూ, హిందువులను అణిచివే యాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోంది. గోవులను తరలిస్తుండగా ఘట్కేసర్ వద్ద అడ్డుకున్న సోను సింగ్ (ప్రశాంత్) ను ఇబ్రహీం అనే మరక తుపాకీతో కాల్చడంతో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోను (ప్రశాంత్)..అని అన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవులను తరలించే గుండా గాళ్లు ఎక్కువయ్యారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి జిల్లాకు గోవులను సంరక్షించడానికి ఎకరం భూమిని కేటాయిస్తానని



చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దొంగ మాటలతో దొంగ హామీలతో గుంట భూమి కూడా ఈయన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ విచ్చలవిడిగా వ్యాపారం చేస్తుందని అన్నారు, ఎక్కడ చూసినా గోహత్యలు కాంగ్రెస్ హయాంలో విజృంభిస్తున్నాయని అన్నారు మొన్నటికి మొన్న తెలంగాణ అంటేనే లా అండ్ ఆర్డర్ లేని వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం



ఏర్పడిందని అన్నారు,రాష్ట్ర పోలీస్ శాఖ యంత్రాంగం ఏం చేస్తుందని అన్నారు గుండాలకు కత్తులు తుపాకులు, తలువార్లు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా చేస్తుందని అన్నారు. ఎక్కడ చూసినా రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో తప్పుడు ప్రచారాలతో పబ్బం గడుస్తుంది తప్ప ప్రజలకు నిజమైన పరిపాలన ఇచ్చే సోయి తెలంగాణ రాష్ట్ర సీఎంకు లేకపోయిందని అన్నారు. ఈ రోజుల్లో అరెస్టులు చేసి జైల్లో పెట్టడమే తప్ప సరైన పరిపాలన చేయని చేతగాని దద్దమ్మ సీఎం అని అన్నారు వెంటనే గో సంరక్షణ పై దాడి చేసిన ఇబ్రహీంని నడిరోడ్డు మీద ఉరితీయాలని అన్నారు అదే నిజమైన శిక్ష అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారం తో ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### వివిధ విభాగ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం

వరంగల్ టౌన్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: నగరం లో సాస్కి పథకం అమలుకు సమగ్ర సమాచారం తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం కుడా కార్యాలయం లోని మినీ సమావేశ మందిరంలో సాస్కి పథకం అమలులో భాగం గా కుడా ,బల్దియా లోని పట్టణ ప్రణాళిక ఇంజనీరింగ్ శానిటేషన్ తో పాటు పలు విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సాస్కి పథకానికి సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకొని అన్ని అంశాలను క్రోడీకరించి వారం లోగా పూర్తి సమాచారం అందజేయాలని అన్నారు. రూపకల్పన లో భాగం గా నగరం లో గల పురాతత్వ విధానాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని తెలిపారు. పాదచారులు నడిచే మార్గాలను అభివృద్ధి చేయడం,





మౌలిక వసతులను కల్పించడం , ప్రజల రక్షణ చర్యలు చేపట్టడం, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పార్కుల అభివృద్ధి, ఓపెన్ స్పేస్ లను అభివృద్ధి చేయడం స్పాంజ్ సిటీ ఏర్పాటు ఇందుకోసం అనువైన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. సిటీ గ్రీన్ కార్యక్రమం లో నగరం లో గ్రీనరీ ఏర్పాటు కు చర్యలు చేపట్టడం , పురాతన బావుల పునరుద్ధరణ తదితర అంశాల పట్ల దృష్టి సారించి నమోదు చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఎస్ఈ సత్యనారాయణ, కుడా సిపిఓ అజిత్ రెడ్డి ,సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈ ఈ లు రవికుమార్ ,సంతోష్ బాబు, డి ఈ లు రవి కిరణ్, శివానంద్ , స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## మల్హర్ ప్రీమియర్ లీగ్ టోర్నీకి టీ షరట్స్ స్పాన్సర్

### జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్


### క్రీడలు మానేసిన ఉల్లాసానికి దోహదం చేస్తాయి



మల్హార్, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వల్లెంకుంట లో మొదటి సారి నిర్వహిస్తున్న ఐదు మండలాల స్థాయి మలహర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ కి బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్ గురువారం మలహర్ మండల రాయల్ ఐకాన్ టీం కి టీ షరట్స్ స్పాన్సర్ చేశారు. క్రీడలు మానేసిక శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు అయూబ్ ఖాన్, వల్లెంకుంట మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, అడ్వాలపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీరా శంకర్, మాజీ వార్డు మెంబర్ బానోత్ రాజేందర్, బానోత్ సమ్మయ,అజ్మీరా దేవేందర్, టోర్నీ ఆర్గనైజర్స్ మహేష్ రెడ్డి, గడ్డం ప్రేమ్ తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తము గా ఉండాలి

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 23 సూర్య మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లొని లొ చిరుతపల్లి 2 బాలికల ఆశ్రమ పాట శాలలో షి టీం ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహనా కలిపించారు ప్రస్తుతం నేరలా బారిన పడి చాలా మంది నష్ట పోయారని ములుగు జిల్లా ఏస్ పి శబరిష్ ఆదేశాల మేరకు అవగాహనా కలిపిస్తున్నట్లు షి టీం సభ్యులు తెలిపారు ఫైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కు కాల్ చేయాలని తద్వారా





డబ్బులను తిరిగి పొందవచ్చునని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాంటి ఫోన్ కాళ్లకు స్పందించకూడదని తెలిపారు.మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే 100 కు కాల్ చేసి తెలపాలని. డిజిటల్ అరెస్ట్ గురించి వివరించినారు. మహిళలపై ఇవిటిజింగ్ జరిగితే 181 కాల్ చేసి తెలపాలని పేర్కొన్నారు. షీ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సమూలాల్. కానిస్టేబుల్ బాలకృష్ణ. మేరాజ్. స్వాతి. పాల్గొన్నారు





## దౌలత్ నగర్ గ్రామకంఠం భూమిపై

# కౌన్సిలింగ్ నిర్వహించిన పర్వతగిరి ఎస్ఐ



పర్వతగిరి (అక్టోబర్ 23)సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలోని గ్రామకంఠం భూమికి సంబంధించిన మూడు ఎకరాల ఏడు గంటల స్థలం చట్టపరంగా పర్వతగిరి గ్రామానికి చెందిన చిదురాల వేణు గోపాల్ కుటుంబ సభ్యులకు కోర్టు తీర్పు అనుసరించి సర్వహక్కులు ఉంటాయని పర్వతగిరి ఎస్.ఐ బి ప్రవీణ్ తెలిపారు. గ్రామ కంఠం భూమి ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు చెత్తాచెదారం ముళ్ళ చెట్లను చదును చేస్తున్న వ్యక్తులను గ్రామానికి చెందిన పలువురు అడ్డుకున్నందున సంబంధిత లబ్ధిదారులు 100 డయల్ ద్వారా పోలీసులను ఆశ్రయించగా గ్రామకంఠం భూమి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను పరిశీలించిన స్థానిక ఎస్సై బి ప్రవీణ్ ఇరువురిని గురువారం పోలీస్ స్టేషన్కు రప్పించి స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. సదరు వేణుగోపాల్ వద్దనుండి కల్లెడ గ్రామానికి చెందిన సంపెల్లి వెంకటేశ్వరరావు కొనుగోలు చేయడం జరిగింది, వెంకటేశ్వరరావు ద్వారా కొనుగోలు చేసిన సుమారు 50 మంది కొనుగోలుదారులకు కూడా అవే హక్కులు సంక్రమిస్తాయని, కౌన్సిలింగ్ ద్వారా కొనుగోలుదారులు తమ పనులను చేయకుండా అడ్డుకున్న గ్రామస్తులకు పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ కౌన్సిలింగ్ ద్వారా సర్వహక్కులు కలిగి ఉన్న వారిని ఇబ్బందులు కు గురి చేయకూడదని సూచించారు. జిల్లా కోర్టు తీర్పు పై కోర్టులకు వెళ్ళవచ్చు అంతేకానీ కొనుగోలుదారులకు ఇబ్బందులు కలిగిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వివరించారు.కొనుగోలుదారులైన ప్లాట్ల యజమానులు వారికి కలుగుతున్న ఇబ్బందిపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించారు.




# సమాజం పట్ల సేవాభావంతో విద్యార్థులు ఎదగాలి

### బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం

### 5వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ లో

### ఓపెన్ హౌస్ కార్యక్రమం

గోవిందరావుపేట, అక్టోబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): సమాజం పట్ల సేవా భవంతు విద్యార్థులు ఎదగాలని ఐదవ తెలంగాణ స్పెషల్ పోలీస్



బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం విద్యార్థులకు సూచించారు. మండలంలోని చల్వాయి గ్రామంలో గల తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్వాయి మోడల్ స్కూల్, జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు,



ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయినటువంటి బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు ఆదర్శంగా నిలబడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి అలవాట్లు అలవర్చుకొని, విద్యార్థి దశ నుండే గొప్పగా వారి యొక్క జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని, దేశ భవిష్యత్తును నిర్మించాలని, దేశం పట్ల ప్రేమ, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి అంకితభావం కలిగి ఉండాలని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు పోలీస్ వ్యవస్థలో వాడేటువంటి వివిధ ఆయుధాలు, వాటి యొక్క పనితీరు, నూతనంగా ఏర్పాటు చేయబడిన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డిఆర్ఎఫ్) యొక్క పనితీరు వారు వాడే పరికరాలు మరి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణ గురించి బెటాలియన్ అదనపు కమాండెంట్ సీతారామ్ మరియు వారి సిబ్బంది విద్యార్థులకు వివరించడం జరిగింది, అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వేణుగోపాల్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, సాయి బాబు, వెంకటేశ్వర్లు, ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.






## లీగల్ సెల్ ఆధ్వర్యంలో

## కొండా మురళీ పుట్టినరోజు వేడుకలు



వరంగల్ లీగల్ :అక్టోబర్ 23: మేజర్ న్యూస్ (సూర్య) కొండా అభిమానులు నిత్యం సమాజ సేవలో ముందుంటారని వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండా మురళీధర్ రావు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదాలత్ అన్నపూర్ణ క్యాంటీన్లో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ కునూర్ రంజిత్ గౌడ్,అనుమాండ్ల రాజ్ కుమార్, రోడ అమృత రావు, సుభాష్, చెన్నూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని యూత్ కాంగ్రెస్

## గ్రామ కమిటీ ఎన్నిక

### గ్రామ అధ్యక్షులుగా దికొండ దేవేందర్



కాటారం, అక్టోబర్ 23, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం చింతకాని గ్రామంలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీనీ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, యువజన కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. చింతకాని యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా దికొండ దేవేందర్,ప్రధాన కార్యదర్శిగా పల్నాటి కార్తీక్, ఉపాధ్యక్షునిగా అంబటి హరినాథ్ రెడ్డి, ఆత్మకూరు తిరుపతి, కార్యదర్శిగా మేడిపల్లి విశ్వాస్, కోశాధికారి అంబటి సాయి కుమారు ,అధికార ప్రతినిధిగానీ ఆత్మకూరి చంటి , ప్రచార కమిటీ కన్వీనర్ గా తోట సాయి కుమార్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, చింతకాని మాజీ సర్పంచ్ బాబా, మాజీ ఎంపీటీసీ కోసరి భాస్కర్, శంకరంపల్లి తాజా మాజీ సర్పంచ్ అంగజలా అశోక్ కుమార్, మేడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల భద్రత, మానవ అక్రమ రవాణాపై అవగాహన - డీఈఓ సిద్ధార్థ రెడ్డి



ములుగు రూరల్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య : బండారుపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గురువారం బాలల భద్రత, మానవ అక్రమ రవాణా నివారణపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని డిఈవో ఏ.సిద్ధార్థ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ, సమగ్ర విద్యా ఆధ్వర్యంలో ప్రజ్వలా సేవా సంస్థ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో పిల్లల భద్రతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని తల్లిదండ్రుల సమావేశాలు, యువజన చైతన్య కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమ సమన్వయకర్త జి.సాంబయ్య, సమగ్ర విద్యా సమన్వయకర్త బాలల రక్షణలో ప్రజ్వలా సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. ఈ రెండు రోజుల శిక్షణలో చట్టపరమైన అంశాలు, ఆన్లైన్ ముప్పులు, పాఠశాలల్లో సురక్షిత వాతావరణం వంటి అంశాలపై నిపుణులు సూచనలు అందించారు. జిల్లాలోని 40 మంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొని, విద్యార్థుల రక్షణలో తాము మరింత అవగాహన పొందామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు దేవకిదేవి, రిసోర్స్ వ్యక్తులు కృష్ణ, ప్రజ్వలా ప్రతినిధులు సంజీవులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాదును విజయవంతం చేయండి

### బీసీ జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్



టేకుమట్ల అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనకై నేడు( శుక్రవారం) హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే భారీ ధర్నాను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ టేకుమట్ల మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 24న హైదరాబాదులో జరగబోయే ధర్నా కార్యక్రమం గురించి బీసీ జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుటకు సిరికొండ మధుసూదన చారి, జస్టిస్ ఈశ్వరయ్య రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ బాలరాజు గౌడ్ అన్ని బీసీ సంఘాల మద్దతుతో ఇందిరా పార్కు వద్ద హైదరాబాదులో నిర్వహిస్తున్న భారీ ధర్నా కార్యక్రమానికి బీసీ లందరూ ఐక్యంగా పాల్గొని ధర్నాని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో భవిష్యత్తు ప్రణాళిక మహా పోరాటాన్ని ప్రకటించనున్నందున బిసి, ఎస్సీ ఎస్టీ లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టేకుమట్ల ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకినపల్లి శ్యామ్ , వర్తక సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం, ముదిరాజ్ మండల నాయకులు ఎలవేణి రాజేందర్ ,పద్మశాలి మండల అధ్యక్షుడు మాచర్ల మహేందర్, నాయిని బ్రహ్మ మండలం అధ్యక్షుడు మేడిపల్లి నరేష్ ,విశ్వకర్మ నాయకులు ఆకోజు దేవేందర్ నాయకులు,పద్మశాలి మండల నాయకులు బండి రాజేంద్రప్రసాద్, మైనారిటీ మండల నాయకులు ఎండి కాజా, యాదవ సంఘం నాయకులు రాజయ్య,రజక సంఘం ఉపాధ్యక్షుడు నిమ్మల స్వామి, మండల నాయకులు వారాల రమేష్ పాల్గొన్నారు.



# కొండా అంటే ఓ వైబ్రేషన్

### కొండా దంపతులతోనే ఇక్కడ పార్టీకి మనుగడ

### పేదల పక్షపాతి కొండా దంపతులు

### జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,రడం భరత్

గీసుగొండలో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు

గీసుగొండ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): కొండా అంటేనే పార్టీకి అండ అని,కొండా దంపతులతోనే ఇక్కడ పార్టీకి మనుగడ అని జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ అన్నారు.మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఏ.బి.ఆర్ టీం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా అభిమానుల సమక్షంలో జన్మదిన కేక్ ను కట్ చేసి కొండా మురళిధర్ రావ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.పలు గ్రామాల నుండి





కొండా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,రడం భరత్ మాట్లాడుతూ గత 15 రోజులుగా కొండా దంపతులపై జరుగుతున్న పరిణామాలపై కొండా అభిమానులు ఎక్కడ తగ్గలేదని,భయపడలేదని అన్నారు.పార్టీకే తాము అవసరం తప్ప,పార్టీకి తాము అవసరమో లేదా చాలా మందికి తెలియదని అన్నారు.కష్టకాలంలో ఆపద సమయంలో ఆదుకునే వారు కొండా దంపతులని పేర్కొన్నారు.ప్రతి కార్యకర్తకు కొండా దంపతులు అండగా ఉంటారని,అభిమానులు కొండంత అండతో ధైర్యంగా నిలబడాలని తెలిపారు.ఇటీవల జరిగిన పరిణామాలు పై కొంత మంది అవాకులు చవాకులు చేస్తున్నారని అది వారి పతనానికి నిదర్శనమని అన్నారు.రానున్న రోజుల్లో కొండా మురళికిధర్ రావ్ కి ఉన్నత పదవి లభించాలని,వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి ,కోల కుమారస్వామి,దౌడు బాబు,రడం శ్రీధర్,డోలే చిన్ని ,కోల్పుల కట్టయ్య,అనిల్ కుమార్, వీరారావ్,బిక్షపతి,మాదాసి రాంబాబు,బోడ హరి నాయక్,రేవంత్ రాథోడ్,ఉదయ్,పేర్ల శ్రవణ్,మంద అనిల్,బుర్ర కవిత,జన్ను రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు మద్దతు ధర కల్పించడానికే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి, పరిధిలోని ఫతేపూర్ ,కృష్ణాజిగూడెం ,దేశాయితండా ,సముద్రాల, రంగరాయగూడెం గ్రామాలలో 2025-2026 వానకాలం (ఖరీఫ్ )వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షుడు దూదిపాల నరేందర్ రెడ్డి అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ఏఎంసి చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావులుముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం మద్దతు ధర గ్రేడ్( ఏ) రకంకు 2389 లు సాధారణ రకంకు 2369 రూపాయలు అలాగే సన్నాలకు 500 లు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతులు దళారులను వద్దకు వెళ్లకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు,చిల్పూర్,స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుల గడ్డమీద



సురేష్ , జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మాజీ సర్పంచ్ రూప్లనాయక్, మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్ ,ఏఈవో వినయ్, సంఘ డైరెక్టర్లు చింత ఎల్లయ్య, మారేపల్లి కిషన్ రెడ్డి, గుగులోత్ ఉమ్లా నాయక్ ,తోట ఆంజనేయులు, ఏఎంసి డైరెక్టర్లు ,దేవస్థానం డైరెక్టర్లు ,సంఘ సిబ్బంది సీఈవో మగ్దూమ్ అలీ, మతిన్ అలి ,రాజు, రాంప్రసాద్ సృజన ,సెంటర్ ఇంచార్జ్ లు రైతులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ప్రజావేదిక

- ఉపాధి హామీ పనుల్లో రూ.1,01,302 అవకతవకలు
- రికవరీ చేయాలని ఆదేశించిన డిఆర్డిఏ పీడి మధుసూదన్ రాజు





దంతాలపల్లి, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ చేయగా అవకతవకలు జరిగినట్లు అట్టి డబ్బులను వెంటనే రికవరీ చేయాలని డిఆర్డిఏ పీడి మధుసూదన్ రాజు ఆదేశించారు. గురువారం ఏర్పాటు చేసిన 4వ విడత మండల సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 17 గ్రామాల్లో 2 కోట్ల 54 లక్షలతో చేపట్టిన పనులను తనిఖీ చేయగా రూ.1,01,302 అవకతవకలు జరిగాయని, అట్టి డబ్బులను ఉపాధి సిబ్బంది రికవరీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. లేని యెడల బాధ్యులపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో డివిసి, ఏవివో మన్మోహన్ రెడ్డి,ఎంపీడీవో విజయ, ఎంపిఓ అఫ్సర్ పాషా,ఎస్ఆర్పి కవిత, అంబుడ్స్ మెన్ ఆదాం,ఏపీఓ మంగమ్మ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం

- కుష్టు వ్యాధి నిర్ధారణకు ఇంటింటి సర్వే
- కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే
- యండిటి మందులతో పూర్తిగా నయం చేయవచ్చు
- ఎస్ఎంఓ సుజాత



దంతాలపల్లి, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దామని, వైద్య సిబ్బంది కుష్టి వ్యాధి నిర్ధారణకు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నిర్మూలన విభాగం ఎస్ఎంఓ సుజాత అన్నారు. గురువారం దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో వైద్యాధికారి డాక్టర్ కవిత అధ్యక్షతన ఉగ్గంపల్లి,దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి కుష్టి వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి అతి సామాన్యమైన వ్యాధి. ఈ వ్యాధి మైకో బాక్టీరియం లెప్రీ అనే సూక్ష్మ క్రిమి వల్ల సంక్రమిస్తుంది. కుష్టు ముఖ్యంగా నరాలకు, చర్మానికి సోకుతుంది. లక్షణాలు గోధుమ వర్ణములో నూనె పూతగా మెరిసే మచ్చలు,స్పర్శ లేకుండా కనిపించడం. కను బొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం,సట్టా ముక్కు,కళ్ళు ఎర్రబడి నీరు కారడం,మంటలు ఉండడం నరములలో కనుతులు ఏర్పడడం మొదలగు లక్షణాల ఉన్న వ్యక్తులను గురించి చికిత్స అందించాలని కోరారు. ఈ వ్యాధి వంశ పారంపర్యంగా వచ్చే వ్యాధి కాదు. ఎవరికైనా రావచ్చు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే (యం.డి.టి) బహుళ ఔషధ చికిత్సతో ఆరు(6)నుండి 12 నెలలలో నూటికి నూరు శాతం నయం చేయవచ్చని అన్నారు. వైద్య సిబ్బంది చేపట్టే కుష్టు వ్యాధి గుర్తింపు ఇంటి ఇంటి సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో లెప్రసీ ఫ్రీ ఇండియా చేయాలనే పట్టుదలతో ముందుకు వెళ్లుతున్నామని,గాంధీజీ కలలు కన్న విధంగా కుష్టు రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఓ సుష్మ,డిపిఎంఓ లూర్ధమ్మ, జిల్లా కుష్టి వ్యాధి ప్రోగ్రామ్ ఆఫీసర్లు విజయ్ కుమార్, వనకర్ రెడ్డి, విద్యాసాగర్, సిహెచ్ఓ సంజీవరావు,పల్లె దవాఖాన డాక్టర్ వాణి,ఎంఎల్హెచ్పిలు వెంకటేష్, అవినాష్, హెల్త్ సూపర్వైజర్లు భీమా నాయక్, మంగమ్మ, సుజాత, రాధా, చలపతిరావు,సుభద్ర, విజయ పాల్గొన్నారు.





## తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షునిగా కుంభం రమేష్

- కష్టపడ్డ ప్రతి సభ్యునికి అండగా టీజేయూ
- జర్నలిస్టుల హక్కుల పోరాటం టీజేయూతోనే సాధ్యం



జనగామ టౌన్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా భూస రమేష్ యాదవ్, కన్వీనర్గా షానూర్ బాబా నియామకం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్రావు ఆదేశాల మేరకు, జనగాం జిల్లా అధ్యక్షునిగా కుంభం రమేష్ యాదవ్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియమించారు. ఈ నియామకం ఏడాది పాటు అమల్లో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ "జర్నలిస్టుల హక్కుల సాధన టీజేయూతోనే సాధ్యం. కష్టపడి పనిచేసే ప్రతి సభ్యునికి యూనియన్ అండగా ఉంటుంది. అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. టీజేయూ స్ఫూర్తిని ప్రతి మండలానికి చేర్చడమే నా లక్ష్యం" గా పని చేయాలన్నారు. అదే విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా భూస రమేష్ యాదవ్, కన్వీనర్గా షానూర్ బాబాలను నియమించింది. ఈ నియామకాలపై రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు అభినందనలు తెలియజేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు యూనియన్ బలోపేతం, జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఫఖిరుద్దీన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఖదీర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన



కేసముద్రం,అక్టోబర్ 23: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి దర్శనం యుగేందర్ కళాబృందం గురువారం కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో యువత మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా జాగ్రత్త వహించాలని, పరిస రాల పరిశుభ్రత,మూఢ నమ్మకాలు అక్షరాస్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమం లో కళాకారులు గిద్దె రాం నరసయ్య,మెరుగు రవీందర్ గౌడ్,ముణికుంట్ల ఐలేష్ కుమార్,బొడ్డు కుమార స్వామి, ఆరెపల్లి నరేష్ , భక్కి యాదయ్య,బోడ పరమేష్,పందుల బిక్షపతి, కొదమూరు కీర్తి, వజ్జ రాజ్యలక్ష్మి,డాంగి రోజా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



కేసముద్రం, అక్టోబర్ 23: కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకుడు కంచ ఐలయ్య అనారోగ్యం తో మృతిచెందగా గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి ఐలయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, ఎర్రజెండా కప్పి ,పూల మాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో విజయ సారథి వెంట మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, వీరబోయిన చంద్రయ్య,ఎర్రోజు కరుణాకర్, రాజబోయిన చంద్రయ్య, చాగంటి వెంకన్న, గుండాల నర్సయ్య, ఆవుల బాబు, సోమ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# సీజెఐ పై దాడి పట్ల నిరసన



కేసముద్రం,అక్టోబర్ 23: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పట్టణ అధ్యక్షులు జెల్లంపల్లి శ్రీకాంత్ అధ్యక్షతన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, బిర్రు యుగేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు సీజేఐ డాక్టర్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడి ఘోరమని, దళిత జాతికి అవమాన కరమని అన్నారు.రానున్న రోజుల్లో దళితులకు, బీసీలకు మైనారిటీలకు ఈ భారత దేశంలో రక్షణ లేకుండా పోతుందా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తిని, అతని వెనుక ఉన్న అగ్రకుల పెత్తందారులను, మతోన్మాదులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ దాడిని నిరసిస్తూ నవంబర్ ఒకటవ తారీఖున హైదరాబాదులో జరుగుతున్న నగర నిర్బంధ కార్యక్రమానికి ప్రజలు, కళాకారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అమీ నాపురం నాయకులు జన్ను కృష్ణ మాదిగ, జన్ను చంటి మాదిగ ,జన్ను రాజేందర్ మాదిగ, మైనారిటీ నాయకులు ఎస్ కే ఇమామ్ అలీ, బీసీ నాయకులు శీలం భీష్మ, అంబేద్కర్ సంఘం టౌన్ ప్రధాన కార్యదర్శి జెల్లంపెల్లి సుధాకర్, టౌన్ మున్నూరు కాపు సంఘం నాయకులు మురళి, కూరగాయల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.ం

# కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపద

- రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం
- నవంబర్ 7న సిఐటియు నాల్గవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
- సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్




పాలకుర్తి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : దేశ సంపద కార్పోరేట్ శక్తుల చేతుల్లో పోగవుతుందని ఈ క్రమంలో రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు.గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు పాలకుర్తి మండల మహాసభ పాలకుర్తి మండల కేంద్రం లోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ మహాసభకు వై ఉపేంద్ర అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా విజేందర్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి పాలనలో కార్పొరేట్ సంస్థల ఆస్తులు భారీగా పెరిగాయని తెలిపారు.దేశంలో సంపద సృష్టించేది కార్మికులు అయితే ఆ సంపాదన పోగుచేసుకునేది అంబానీ అదాని అన్నారు. కష్టపడి పని చేసే అసంఘటితరంగా కార్మికుల కనీస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నారని తెలిపారు.పాలకుల మాయమాటలతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.కార్మిక వర్గం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ల లను తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు.అంగన్వాడి ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఇవ్వాలని ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల బోర్డు నిధులను దుర్వినియోగం కాకుండా చూడాలని. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.నవంబర్ 7న జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు నాలుగో మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం రాష్ట్ర నాయకులు జోగు ప్రకాష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, మండల నాయకులు మాసంపల్లి నాగయ్య, మంద సంపత్, అంబటి సోమయ్య వెంకన్న, గంపల కుమార్, తోట రాజు, సుశీల, నిర్మల, రాము లక్ష్మి లతోపాటు వివిధ గ్రామాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్నాను జయప్రదం చేయండి

కాజీపేట అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : గొర్ల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29 జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం మండల కార్యదర్శ నల్లబెట్ట చిన్న రాజు గొర్ల కాపర్లకు, గొర్ల కాపరుల సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరగబోయే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నల్లబెట్టు చిన్న రాజు మాట్లాడారు గొర్రెలు. మేకలకు సంవత్సరానికి ఉన్న మూడుసార్లు నట్టల మందులు వేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు దాటుతున్న ఒక్కసారి కూడా నటుల మందులు వేయకపోవడం చాలా దారుణమని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన గొల్ల కాపరులందరికీ ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కాపరులకు పదివేల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. గొర్రెల పంపిణీ రెండు లక్షలు నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని కోరుతూ ఈ నెల 29న హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు గొర్ల, మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో హాజరై మన సమస్యల కోసం పోరాడుతూ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజారపు రమేష్, చేరాలు, కొమురయ్య రవి, దద్దురాజు, దాసరి సమ్మయ్య, కత్తుల కొమురయ్య, బండమీది కొమురయ్య, ఉప్పలయ్య, చిన్నల మల్లయ్య, వీరభైన కుమార్, రాజారపు గణేష్, రాజ్ కుమార్, బండమీది సమ్మయ్య, రవి పాల్గొన్నారు.



# విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం

- ఎస్ ఐ మాలోత్ సురేష్







నర్సింహులపేట అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు, ఉపయోగించే ఆయుధాలు, వాహనాల గురించి వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకొని మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి గొప్ప పేరు తీసుకురావాలని ఎస్ ఐ సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలి

- మండల ప్రత్యేక అధికారి మరియన్న
- ధాన్యంసేకరణపై అధికారులకు అవగాహన సదస్సు



నెల్లికుదురు అక్టోబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారిజీనుగు మరియన్న అన్నారు.గురువారంమండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ పై అవగాహన కార్యక్రమానికిముఖ్యఅతిథిగామండల ప్రత్యేక అధికారిమరియన్న హాజరై మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని,ధాన్యం సేకరణ కేంద్రాలలో తూకం,నాణ్యత పరీక్షలు పారదర్శకంగా ఉండాలని,రైతుల నుంచి ధాన్యంకొనుగోలుచేసిన తక్షణమే చెల్లింపులుజరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు 17 ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చందా నరేష్,ఏఈఓ లు, జీపీఓలు, పిఏసిఎస్ సీఈవోలు, ఐకెపి ఏపిఎం ఇన్చార్జులు, ట్యాబ్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్ కేటాయించాలి

## - భాజపా జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్



పాలకుర్తి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సోమేశ్వర వేడుకల మందిరంలో మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి విచ్చేసి మాట్లాడిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న బీసీలను మోసం చేస్తూ 42% రిజర్వేషన్ను కేటాయిస్తున్నట్లు శాసనసభలో బిల్లు ప్రవేశపెడితే దానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలియజేసిందని అయినప్పటికీని కావాలని హైకోర్టులో కేసు వేయించి దానిని ఆపించిన వ్యక్తి అని ముఖ్యమంత్రి అని అన్నారు .బీసీ రిజర్వేషన్ బిల్లులో ఇతర మతస్థులను తొలగించినట్లయితే పార్లమెంటులో కూడా దీనిని ప్రవేశపెట్టడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వర్గానికి చెందినటువంటి మతస్థులను మాత్రమే అభివృద్ధి చేసే విధంగా తప్పుడు సర్వేలు చేపించినది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి సతీష్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు,మండల ఉపాధ్యక్షుడు పబ్బ సంతోష్, నాయకులు శివ కృష్ణ, అమరేందర్ పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి అమానుషం

- దాడి చేసిన భూ కబ్జాదారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి
- ఓస్కుల అరుణ కుటుంబానికి న్యాయం జరగాలి
- దళితుల భూములకు రక్షణ కల్పించాలి
- ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ మాదిగ

కమలాపూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 35 బి లో దళితుల భూములను కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మాణం చేపడుతున్న పచ్చిమట్ల సుధాకర్, పచ్చిమట్ల సునీత, కొలిపాక శంకర్, శనిగరపు భాగ్యమ్మ, బండ్ల వెంకటేశ్వర్లు, బండ్ల బిక్షపతి, పట్టెం శ్రీనివాస్, తరిగొప్పుల భద్రయ్య, పల్లవేణి లక్ష్మి లపై ఎస్సీ ఎస్టీ పరిరక్షణ చట్టం ప్రకారం అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నేతలు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు చిలువేరు సంపత్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 35 బి లో దళిత కుటుంబానికి చెందిన కీర్తిశేషులు. ఓస్కుల రాజీరు వంశస్తులైన హక్కుదారులు నాగరాజు,అరుణ భూమిని కబ్జా చేసి వేరే సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమంగా నిర్మాణం చేపడుతూ ఏలాంటి పర్మిషన్లు లేకుండా దౌర్జన్యంతో దళితులపై దాడికి పాల్పడుతున్న వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను కాపాడాల్సిన రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీఓ చేతన్ రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ నిర్మాణాల తొలగింపు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 27, 28, 34 సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు చేసుకొని 35 సర్వే నెంబర్లోకి చోచ్చుకొని వచ్చి దళిత మహిళల అయిన అరుణ పై చెప్పుతో దాడి చేసి అవమానపరిచిన సదరు మహిళతో పాటు, భూమిని ఆక్రమించుకొని దౌర్జన్యానికి దాడులకు పాల్పడుతున్న వారిపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను పరిరక్షించి దళితుల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య ప్రజాస్వామ్యంలో నేటికీ దళితులపై దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన చెందారు. అధికారులు స్పందించి చౌరబాటు దారులపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని లేదంటే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పుల్ల శోభన్ బాబు, కొలుగూరి కుమార్, బిఎస్పీ మండల అధ్యక్షుడు పేర్క శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శనిగరపు రవీందర్,చిలువేరు రవి, ఎల్కటి అనిల్, అంకిల సదానందం, మాట్ల కల్యాణ్,జూపాక ఇస్తారీ, జన్ను బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పెన్నాం యాదమ్మ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ట్రస్ట్ తరుపున కుటుంబానికి పూర్తి సహాయ సహకారలు ఉంటాయని ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పత్తిని సీసీఐకి అమ్మేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలి

## - చర్లపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ



నడికుడ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : పత్తి రైతులు తాము పండించిన పత్తి పంటలు కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ కు ప్రభుత్వం ఒకటి ఇచ్చిన మద్దతు ధరకు అమ్ముకునేందుకు రైతులు తమ మొబైల్ కపాస్ అనే మొబైల్ యాప్ లో పత్తి పంటకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవాలని చర్లపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి ఎం రామకృష్ణ తెలిపారు :వానాకాలం 2025 కు సంబంధించి రైతుల యొక్క పంటల వివరాలను గ్రామపంచాయతీలో ఉంచడం జరిగింది. మండలంలోని వెంకటేశ్వర్ల పల్లిలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సీసీఐ కి పత్తి అమ్మేందుకు సంబంధించిన వివరాలతో కలిగిన పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపంటల వివరాలు మరియు మొబైల్ నెంబర్ ఏదైనా తప్పుగా పడినట్లు అయితే ఏఈఓ ను సంప్రదించి సరిదిద్దుకోగలరు. ముఖ్యంగా పత్తిని సిసిఐకి అమ్మే రైతులు తమ సర్వే నెంబర్లలో పంటల నమోదును మరియు మొబైల్ నెంబర్ను తప్పనిసరిగా చెక్ చేసుకోగలరు. పత్తి పంటలు అమ్ముకునేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ వివరాలను అందించినట్లయితే వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులకు పాల్గొన్నారు

# సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



పాలకుర్తి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గ పంచాయతీ రాజ్ ఉన్నత అధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎమ్మెల్యే నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని రహదారి నిర్మాణాలు, సౌకర్యాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థలు మరియు పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విపులంగా చర్చించారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలి. ఏ పనీ అర్ధాంతరంగా ఉండకూడదు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలి అని ఆదేశించారు.ఈ సందర్భంగా పలు మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష చేసి, అవసరమైన నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మరమ్మతులు, బావుల పునరుద్ధరణ, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ, డి.ఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

## – ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి కాంటెస్టడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల ఖాళీ ప్రసాద్ రావు





ఆత్మకూరు అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం పెద్దాపూర్ గ్రామంలో దళిత మోర్చా నాయకులు కోడెపాక రాజు తల్లి కోడెపాక నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిద్ధోజు శ్రీధర్ తల్లి సిద్ధోజు రామక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ ,మాజీ మండల అధ్యక్షులు సదానందం, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి జక్కుల మహేందర్ ,బత్తిని వీరస్వామి, నకినబోయిన రమేష్, మాదిరెడ్డి సురేందర్ ,కొమ్ముల ప్రవీణ్, కుక్కమూడి రవీందర్ ,నామాని ఐలయ్య ,ఆవుల సాంబయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# యువతే కాంగ్రెస్ పార్టీకి పునాది



## – టి.పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : యువతే కాంగ్రెస్ పార్టీకి పునాది. రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని టి.పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాలకుర్తి మరియు కొడకండ్ల మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఝాన్సీ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ కార్యకలాపాల పురోగతిపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత మరింత చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన నాయకులు అహర్నిశలు కృషి చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ జెండా ఎగరేలా పని చేయాలి అని తెలిపారు. అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా యువత కాంగ్రెస్ పథకాలు, పార్టీ ఆలోచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. క్రమశిక్షణ, సేవా భావం, సమన్వయంతో పనిచేస్తే పార్టీ బలోపేతం అవుతుందని, యువజన కాంగ్రెస్ భవిష్యత్తు నాయకత్వానికి పునాది వేయాలని వారు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో కొడకండ్ల బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు దారవత్ సురేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యాకేష్, యువజన గ్రామ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమంలా బీసీ రిజర్వేషన్ల ఉద్యమం

## – బీసీ జేఏసీ కన్వీనర్ సేవెల్లి సంపత్



లింగాలఘణపూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్టు ప్రకటించి జీవో విడుదల చేసినా, అది కేవలం ప్రజలను మోసం చేసే ప్రయత్నం అని బీసీ జేఏసీ కన్వీనర్ సేవెల్లి సంపత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవానికి, బీసీలకు శాశ్వత రిజర్వేషన్ రావాలంటే అది చట్టరూపం దాల్చి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చ బడాలని తెలిపారు. అప్పుడు మాత్రమే బీసీలకు లభించే రిజర్వే షన్ శాశ్వత మవుతుందని,కానీ ప్రస్తుత జీవోలు బీసీ ప్రజలను మోసం చేసే ఒక రాజకీయ నాటకం మాత్రమే నని వ్యాఖ్యానించారు. బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించక పోవడంపై స్పందిస్తూ బీజేపీ పార్టీ గుజరాత్, బీహార్,రాజస్థాన్ రాష్ట్రాలలో ముస్లింలకు బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ ఇచ్చింది. తెలంగాణ విషయానికి వచ్చేసరికి బీజీపీ బీసీ రిజర్వేషన్ పై ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. గవర్నర్ సంతకం చేసి పార్లమెంట్లో చట్ట రూపం ఇవ్వాలంటే అది ఒక్కరోజులో జరిగే పని,కానీ బీసీల పట్ల రెండు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత వైఖరిని చూపిస్తున్నాయన్నారు. బీసీలకు సరైన న్యాయం జరగకపోతే,ఈ బీసీ ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమంలా మారుతుందని తెలిపారు. బీసీ హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఆందోళనలు తప్పవని సేవెల్లి సంపత్ తెలిపారు.

# పాఠశాలకు కుర్చీల బహుకరణ



పాలకుర్తి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల లోని కంప్యూటర్ లకు కుర్చీలు అవసరం ఉండగా దీనికి స్పందించిన మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంట రవీందర్ దాదాపు 3000 రూపాయల విలువగల కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అనిత మాట్లాడుతూ మా పాఠశాల కు అడగగానే కుర్చీలను బహుకరించిన గంట రవీందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గిరగాని సుధాకర్,మార్త శేఖర్,ఉపాధ్యాయ బృందం ప్రవీణ్,వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ ,కవిత ,ఓంకార చారి, రవికిరణ్, లత తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఆకాశ జ్యోతి కార్యక్రమం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి అక్టోబర్ 23 మేజర్ న్యూస్): జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో కార్తీక మాసం రెండవ రోజు సందర్భంగా ఆకాశ జ్యోతి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. ఆకాశ జ్యోతి కార్యక్రమం అనంతరం పార్వతీ, పరమేశ్వరుల ప్రసాదాన్ని అయ్యగారు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యగారు సాంబమూర్తి శర్మ, రామిని అనురాధ,రామ, హైమ, ప్రమీల, విజయ ,మౌనిక, చందన, నాగమణి,శ్రీకాంత్, చారి, నికిల్ తదితర భక్తులు పాల్గొన్నారు.నమో పార్వతీ పతయే హర హర మహాదేవ శంభో శంకర నమశ్శివాయ" అంటూ దేవాలయం ప్రాంగణం మారుమోగింది.

# ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి

- సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేయాలి
- సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో కోఆర్డినేటర్లకు దిశా నిర్దేశం
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





దేవరుప్పుల అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్య పాత్ర ఉంటుందని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండలం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు అధ్యక్షతన సోషల్ మీడియా విభాగం మండల కో- ఆర్డినేటర్ గనుపాక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఫేస్ బుక్, ఎక్స్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషియల్ మీడియా మధ్యమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. సోషల్ మీడియా మాధ్యమాలలో వస్తున్న ప్రతిపక్ష నాయకుల అసత్య ప్రచారాలను ఎండగట్టి ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల గూర్చి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందజేస్తుందని సోషల్ మీడియాలో ప్రచారం చేయాలన్నారు. ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ దే అని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు ఝాన్సీ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డిరాజుల ఎల్లప్ప దాసగాని రాజు గుగులోతు నరేందర్ బికోజి వెంకన్న మహేష్ రాపాక లక్ష్మణ్ పులిగిల్ల అఖిల్ చిలుకాని రవి జగన్ సంపంగి నాగరాజు హుస్సేన్ జాంగిర్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో హక్కులు చట్టాలను వివరించిన జిల్లా వెల్ఫేర్ అధికారులు




ఆత్మకూరు అక్టోబరు 23 మేజర్ న్యూస్ (సూర్య): గురువారం మహాత్మా జ్యోతిబా ఫూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ టీమ్,డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్స్ ఎస్.భాస్కర్ మరియు. విజయ్ కుమార్ విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా ఐక్యరాజ్య సమితి చే పొందుపరచబడిన బాలల హక్కులు అయిన జీవించే హక్కు,మాట్లాడే హక్కు,రక్షణ పొందే హక్కు ,పాల్గొనే హక్కులు మరియు రక్షణ చర్యలు, పోక్సో చట్టం,నిర్భయ చట్టం మొదలైనవి విద్యార్థులకు చక్కగా వివరించారు. మరియు బాలల అత్యవసర సమయంలో రక్షణ కోసం టోల్ ఫ్రీ నంబర్ 1098 కు కాల్ చేయవచ్చు అని సూచించారు.

## బాధిత చిన్నారిని ఓదార్చిన సేను రాజేష్

- ఆర్థిక సాయం అందజేత





దంతాలపల్లి,అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీకి చెందిన భూతం రామారావు కుమార్తె భూతం భూమిక అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు సేను రాజేష్ పరామర్శించారు.చిన్నారికి పండ్లు,బ్రెడ్ ఇచ్చి,ఆర్థిక సాయం అందజేశారు.బాధిత చిన్నారిని,తండ్రి రామారావును ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించాడు. త్వరగా శక్తిని పుంజుకుని సంపూర్ణ ఆరోగ్యవంతురాలు కావాలని కోరుకున్నారు.

## ఎంజెపి పాఠశాల ఆకస్మిక తనిఖీ నిర్వహించిన పరకాల సివిల్ జడ్జి





ఆత్మకూరు అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడు మహాత్మా జ్యోతిబా ఫూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు జరిపిన పరకాల జూనియర్ సివిల్ జడ్జి జి. సాయి శరత్. పాఠశాలలోని రైస్ రూమ్, వంట సరుకులు, వంటగది,డైనింగ్ హాల్,క్లాస్ రూమ్స్, డార్మిటరి రూమ్ మరియు స్నానపు గదులను పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిత ను వివిధ రకాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. సీసీటీవీ లను పరిశీలించారు. విద్యార్థుల సంరక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా ఎంపీడీవో ఏటిపి చంద్రకళ మరియు డి. డబ్ల్యు. కవితా రాణి పాల్గొన్నారు.త్వరలో మళ్ళీ పాఠశాలను సందర్శిస్తానన్నారు.

## సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుంది

- పత్రికా కార్యాలయంపై దాడి అమానుషం
- బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ నేతల తీరును ఖండిస్తున్నాం
- ఎంజెఎఫ్ జనగామ జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్



దేవరుప్పుల అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎంజెఎఫ్) జనగామ జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్ అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని పత్రికా మీడియా తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్ సన్న బియ్యం

- గ్రామాలలో కిలో సన్నబియానికి 15నుండి 20 రూపాయల కొనుగోలు
- కొనుగోలు చేసిన బియ్యాన్ని మిల్లర్ల ద్వారా తిరిగి ప్రభుత్వానికి అందజేస్తున్న అక్రమార్కులు
- కోళ్ల ఫారాలకు రేషన్ షాప్ ల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం



నడికూడా అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ప్రభుత్వము నిరుపేదలకు ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం అందజేత కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే కొందరు అక్రమార్కులు బినామీ రేషన్ డీలర్లు కలిసి నిరుపేదలు రేషన్ ద్వారా తీసుకున్న బియ్యాన్ని నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో కొందరు అక్రమార్కులు కిలో బియ్యానికి 15 నుండి 20 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం. గత సంవత్సరం ప్రభుత్వం ఖరీఫ్ యాసంగి సీజన్లో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన సన్న వడ్లను బియ్యం గా మార్చి ప్రభుత్వానికి లేవి ద్వారా అందించాలని నిబంధనతో పరకాల ప్రాంతం తో పాటు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట హుజురాబాద్ రైస్ మిల్లులకు ధాన్యాన్ని ప్రభుత్వం అందజేసింది. అయితే అప్పుడు కిలో సన్న బియ్యం 50 నుండి 60 రూపాయలకు అమ్మకాలు జరగగా కొందరు రైస్ మిల్లు యజమానులు బహిరంగ మార్కెట్ కు బియ్యాన్ని తరలించి అమ్మకాలు సాగించినట్టు సమాచారం. కాగా మారిన పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం గతంలో ధాన్యాన్ని రైస్ మిల్లులకు ఎంత మొత్తంలో కేటాయించారు ఎంత ప్రభుత్వానికి అందజేశారని నివేదికలు తయారు చేయడం విచారణ జరపడంతో ఇవ్వవలసిన బియ్యాన్ని అందించకపోతే సివిల్ క్రిమినల్ చర్యలతో పాటు ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరికలు అధికారుల నుండి రైస్ మిల్లర్లకు అందినట్లు సమాచారం. దాంతో కొందరు రైస్ మిల్లు యజమానులు గ్రామాల వారిగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని కొందరు రేషన్ డీలర్ల సహకారంతో నిరుపేదల నుండి కొనుగోలు చేసి అదే బియ్యాన్ని ప్రభుత్వానికి అందిస్తున్నట్లు సమాచారం. గతంలో నడికుడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో టాస్క్ ఫోర్స్ సివిల్ పోలీసులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహించి రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం తెలిసిందే. సన్నబియాన్ని కొనుగోలు చేసి సమీపంలోని కోళ్ల ఫారం యజమానులకు సైతం అమ్మకాలు సాగిస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. రేషన్ కార్డుల ద్వారా దొడ్డిబియ్యం పంపిణీ చేయడంతో అవి నిరుపేదలు తినేందుకు వీలు కాకపోవడంతో బ్లాక్ మార్కెట్ కు ద్వారా తిరిగి ప్రభుత్వానికి లేవి రూపేనా అందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కాగా ప్రభుత్వము అందిస్తున్న సన్నబియ్యం తినేందుకు అనుకూలంగా లేకపోవడం అన్నం వండిన తర్వాత ముద్దగా జిగురుగా ఉండడంతో కొందరు రేషన్ బియ్యాన్ని అమ్మకాలు సాగిస్తున్నట్టు తెలిసింది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే రైతులకు ప్రతి ఒక్కరికి వారి పండించే పొలం ఉండడం ఆ పొలంలో పండిన పంటను తాము వినియోగించుకునేందుకు ఇంట్లో సిద్ధంగా ఉంచుకుంటారు. దాంతో కొందరు సమయాన్ని అమ్మకాలకు సాగిస్తున్నట్లు తెలిసింది. గ్రామాలలో ద్విచక్ర వాహనాలు ఆటోల ద్వారా నిరుపేదల నుండి సన్న బియ్యం కొనుగోలు చేయడం కొందరు రేషన్ డీలర్లు తమ వద్దకు బియ్యం తీసుకొని వచ్చే వారి నుండి వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ఆ బియ్యాన్ని తమ వద్దనే ఉంచుకొని తర్వాత రేషన్ షాపు నుండి రవాణా చేస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వము మూడు నెలలకు ఒకసారి తాసిల్దార్ స్థాయి అధికారి రేషన్ షాపులను తనిఖీలు చేసి ప్రభుత్వము రేషన్ కార్డులకు పంపిణీ చేసేందుకు ఎన్ని బియ్యం బస్తాలు అందజేసింది అందులో రేషన్ కార్డుదారులకు ఎంత పంపిణీ జరిగిందనే వివరాలను స్టాక్ పొజిషన్ తనిఖీలు చేసేవారు. కాగా కొందరు రేషన్ డీలర్లు రాజకీయ పరపతి ఉన్నవారు కావడం మరికొందరు నెలవారీగా మామూలు ఇస్తున్నట్టు సమాచారం. దాంతో రెవిన్యూ అధికారులు రేషన్ షాపుల తనిఖీని మర్చిపోయారని పలువురు ఆలోచిస్తున్నారు.

## విద్యార్థులకు నాట్య మయూరి, సంగీత సరస్వతి అవార్డులు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 23 : హైదరాబాదులోని రవీంద్రభారతిలో నృత్యాలయ నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా సంగీతము,



నాట్య కళా ఉత్సవం 2025 లో భాగంగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, వరంగల్ కి చెందిన విద్యార్థులు విజయం సాధించారు. నాట్య విభాగంలో 26 మంది విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరచి నాట్య మయూరి అవార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అలాగే, సంగీత విభాగంలో గాత్రానికి సంబంధించిన 16 మంది విద్యార్థులు సంగీత సరస్వతి అవార్డులు స్వీకరించారు. ఈ అవార్డులను తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగుల నరసింహా రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు, అలాగే గురువులు శివ కుమార్, కామ్నా మిశ్రాలకు అభినందనలు తెలిపారు.

## మాగంటి సునీత గెలుపుకై పాలకుర్తి బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



పాలకుర్తి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో నియోజవర్గ పరిధిలో మధుర నగర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు ఖాయమని అన్నారు. ఆయన వెంట వల్మిడి గ్రామ మాజీ సర్పంచ్ కత్తి సైదులు, మండల యువజన నాయకుడు లాకావత్ వెంకట్ నాయక్, మండల నాయకులు సారంగం,సోషల్ మీడియా నాయకుడు గడ్డం హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత పట్ల హర్షం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 23 : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవరోధంగా ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు పగడల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.గురువారం కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే దస్త్రంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు.రాష్ట్రంలో ఇద్దరు పిల్లల నిబంధనను సవరించేందుకు ప్రతిపాదనను సిద్ధం చేసి మంత్రికి సమర్పించగా ఆమోదించారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

ఉపాధి హామీ పనుల్లో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ప్రొసిడింగ్ ఆఫీసర్ అడిషనల్ డిఆర్డీవో చంద్రశేఖర్



బచ్చన్నపేట అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): బచ్చన్నపేట మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ చేయగా ఒక్కొక్క గ్రామ పని వివరములను అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్ అడిగి తెలుసుకున్నారు మండలంలోని వివిధ గ్రామాలలో చిన్నచిన్న అవకతవకలు జరిగినట్లు అట్టి డబ్బులను వెంటనే రికవరీ చేయాలని అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్,ఆదేశించారు.గురువారం ఏర్పాటు చేసిన 4వ విడత మండల సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడు ,ఉపాధి కూలీలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో.మండల స్పెషల్ ఆఫీసర్ అంబికా సోని, ఎంపీడీవో మమతా బాయ్, ఎంపీ ఓ మల్లికార్జున్, క్యూ సి రాజ వర్ధన్, డివిసి సెక్షన్ సంధ్య, ప్రణయ్, ఎస్ఆర్పి, నరేందర్, ఏపీవో కృష్ణ, ఈ సి శ్రీనివాస్ రెడ్డి, టెక్నికల్ టెక్నికల్ అసిస్టెంట్స్ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గత ప్రభుత్వంలో కంటే వేగంగా అభివృద్ధి పనులు
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య





కొత్తగూడ,అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధినీ చేస్తుంటే....ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడడం మానుకోని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సారయ్య మాట్లాడుతూ... ఏజెన్సీ మండల ప్రజల చిరకాల కోరికల ఆసుపత్రిని మంజూరుకై బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉంటూ కృషి చేసిన కూడా అప్పటి బిఆర్ఎస్ నాయకులు కనీసం ప్రజల సౌకర్యార్థం కూడా పట్టించుకోకుండా నేడు ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఒప్పించి 30 పడకల ఆస్పత్రి మంజూరు చేసి దాని నిర్మాణం కోసం మంజూరు స్థలాల కోసం కొత్తగూడ, గాంధీనగర్, మైలారం,పోలారం గ్రామాలకు వెళ్ళి అధికారులు పర్యవేక్షణ చేయడం జరిగినది. ఆసుపత్రి మండల కేంద్రంలో ఉండే ప్రజలందరికీ సౌకర్యంగా ఉంటుందని భావించి చుట్టూ అటవీ భూములు ఉన్నా కూడా ఫారెస్ట్ అధికారుల సహకారం లేకుండా కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల ఇష్టపూర్వ మేరకు గ్రామపంచాయతీ అంగడి సెంటర్లో గల స్థలాన్ని సేకరించి శంకుస్థాపన చేస్తుంటే కళ్ళు లేని కబోది లాగా ఇక్కడ ఉన్నటువంటి కొంతమంది నాయకులు మంత్రి సీతక్క పై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 30 పడుకల ఆస్పత్రికి ఎలాంటి ప్రొసిడింగ్ తీసుకురాలేదని అన్నారు. ఇప్పటివరకు 20 కోట్ల రూపాయల సిసి రోడ్లు మంజూరు అయ్యాయని, 18 కోట్లు సీసీ రోడ్లకు నిధులు మంజూరు అవుతున్నాయని, ప్రతి గ్రామంలో మట్టి రోడ్డు లేకుండా సిసి రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. కొత్తగూడ మండల కేంద్రంలో 12 కోట్లతో సెంట్రల్ లైటింగ్ కిలోమీటర్ల దూరం మంజూరు అయిందని అభివృద్ధి చూసి ఓర్వలేకనే వాట్స్ అప్ గ్రూపులో తప్పుడు ప్రచారాలు చేయడం తగదని అన్నారు. 30 పడకల ఆసుపత్రి ప్రొసిడింగ్, ఎంపీడీవో కార్యాలయం నిర్మించిన స్థలం ఫారెస్ట్ నుండి రెవెన్యూ బదిలీలనట్లు ఏమైనా ఆధారాలు ఉంటే చూపెట్టాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న గ్రామస్తుల తీర్మానం మేరకే స్థలాన్ని ఇవ్వడం జరిగిందని కొంతమంది కుల రాజకీయాల లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకుంటే వారి పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్, చల్లా నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, గంగారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు, సుంకర బోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ విజయ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న,బిట్టుశ్రీను, కారోజు రమేష్, మండల అధికార ప్రతినిధి, ఇరుప రాజేశ్వర్, మాజీ సర్పంచ్ రణధీర్, గుమ్మడి సమ్మయ్య, వజ్జ బాలరాజు, ప్రశాంత్ రెడ్డి వల్లెపు,రంజిత్, చొప్పరి కుమార స్వామి, దేగల చంద్రమౌళి, రాజు సారంగం, గ్రామ పెద్దలు యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చుంచు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా. సూర్య (ప్రతినిధి అక్టోబర్ 23 మేజర్ న్యూస్): జనగామ జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జనగామలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యగారు సాంబమూర్తి శర్మ,గుండ్లగడ్డ కాలనీ అధ్యక్షులు పంతులు ప్రభాకర్ రావు దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని శ్రీకాంత్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆశీర్వదించారు. జన్మదినం సందర్భంగా దేవాలయం కమిటీ తరపున రామిని శ్రీనివాస్,అనురాధ దంపతులు రవ్వ కేసరి హల్వా కేకుగా తయారుచేసి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చుంచు శ్రీకాంత్ మాట్లాడుతూ "తన జన్మదినం సందర్భంగా ప్రేమతో, శ్రద్ధతో కార్యక్రమం నిర్వహించిన రామిని శ్రీనివాస్-అనురాధ దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే అయ్యగారికి, ఆలయ కమిటీ సభ్యులకు, భక్తులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

## ఘనంగా గ్యార్వి పండగ



జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి అక్టోబర్ 23 మేజర్ న్యూస్) : జనగామ జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనారిటీ కలని లో స్థానికులు గత 30 సంవత్సరాల గా గార్వి పండగ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు, ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు స్థానిక ముస్లింలు అలాగే మతాలకు అతీతంగా నిర్వహించే గార్వి పండగ కు హిందువులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాలుగోన్నారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ గని (పోటు), రహీం,ఆజాం, కామాల్, జహంగీర్, మహబూబ్ పాషా, ఇంత్యాజ్, ఫసి, షఫీ, జుల్ఫీకార్, అక్తర్, సమీర్, సమాధాని, అస్లం, ఇమ్రాన్ తదితరులు పాలుగోన్నారు.

# బీసీల రిజర్వేషన్లకు బిజెపి పార్టీ వ్యతిరేకం కాదు

- బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 23 : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేక అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల నిర్వహణ పట్ల చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను కల్పిస్తామని పొలిటికల్ హైడ్రామా చేస్తుందని బయ్యారం బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆరోపించారు.ఎన్నికల ప్రచారంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం గడిచిన కూడా బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పుడు ఎందుకు తెరపైకి తెచ్చిందని ఆయన ప్రశ్నించారు.చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు బిజెపి అడ్డుకుంటుందని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు.42 శాతం రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తారో తెలపకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఎందుకు ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపైన ఆరోపణలు చేయడంలో ఏ మాత్రం సమంజసం కాదన్నారు.బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలను ఏ విధంగా చేర్చారో ఆ పార్టీ స్పష్టంగా బీసీలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చెశారు.42 శాతం రిజర్వేషన్లలో ముస్లింల వాటా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను చేర్చడం వెనక కాంగ్రెస్ కుట్ర దాగి ఉందని తుమ్మల శ్రీనివాస్ ఆరోపించారు.బీసీల 42 శాతం రిజర్వేషన్లలో బీసీలలో ఉన్న అనేక కులాలలో ఏబిసిడి వర్గీకరణ కులాలవారీగా రిజర్వేషన్లను స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వం నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందని అన్నారు.జీవో నెంబర్ 9 చెల్లదు అన్న విషయం తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో పేరుతో నాటకాలు ఆడిందని అందుకే హైకోర్టులో స్టే విధించడం జరిగిందని తెలిపారు.ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలు చేయలేక 18న బీసీ సంఘాల బంద్ లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బంద్ లో పాల్గొనడం సిగ్గుచేటు అని,ఎవరికోసం కాంగ్రెస్ పార్టీ బంద్ లో పాల్గొన్నారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు, హైకోర్టుకు వ్యతిరేకంగా చేశారా అని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ఈ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ భ్రష్టుపట్టిపోతుందని గ్రామాలలో ఎక్కడ చూసినా సమస్యలు తిష్ట వేస్తూ ప్రజలు నరకం అనుభవిస్తున్నారని అన్నారు.చేతగాని ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపాలని, ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అధికార పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.



## గ్యాస్ డెలివరీ బాయ్స్ బ్లాక్ దందా

- ఇబ్బందులను ఎదుర్కొంటున్న మహిళలు
- వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



ఆత్మకూరు అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): ఆన్లైన్ ద్వారా గ్యాస్ సిలిండర్ బుక్ చేసి వారం రోజులు గడిచినా సరఫరా జరగకపోవడంతో మహిళలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్లను బ్లాక్లో అమ్ముకుంటున్నారని స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు."సాధారణ ధరకు ఇవ్వకుండా, అదనపు డబ్బు అడుగుతున్నారు. లేకపోతే సిలిండర్ రాదు అంటున్నారు" అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంటగ్యాస్ అందక గృహిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులు ఈ అక్రమాలపై కళ్లెం వేయాలని, గ్యాస్ సరఫరాలో పారదర్శకత తీసుకురావాలని మహిళలు వేడుకుంటున్నారు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఈ బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

- నేల భౌతిక, రసాయనిక, జీవ పరంగా అభివృద్ధి చెందుతుంది
- నీటిని, పోషకాలను నిలువరించే గుణం పెరుగుతుంది
- నేల కాలుష్యం తగ్గి నాణ్యతతో కూడిన ఉత్పాదకత జరుగుతుంది
- భూగర్భ జలాల కాలుష్య నివారణకు దోహదపడుతుంది
- చీడపీడల బెడద తగ్గుతుంది
- ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జగదీష్




సంగెం, అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య ) ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని ప్రజ్వల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. మండలంలోని రైతు వేదిక వద్ద గురువారం ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో లోకల్ స్టెక్ హెూల్డర్స్ మీటింగ్ ను రైతులు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి హాజరైనారు. ముందుగా ఐపియం పద్ధతులకు సంబంధించిన ఒక ముగ్గు దయాగ్రమ్ వేసి రైతులకు సాంప్రదాయ జీవ భౌతిక రసాయనిక పద్ధతుల గురించి దేశీయ విత్తనాలు, ప్రకృతి వ్యవసాయం, రసాయన రహిత పద్ధతులపై భోగి నాగరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...రసాయనాలు లేకుండా పండించిన పంటలను వినియోగించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. జీవామృతం ఉపయోగించి నేలను సుసంపన్నం చేయాలని అన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం పూర్తిగా తగ్గించాలని సూచించారు. రైతులు పండించే పంటల్లో ఎలాంటి హానికరమైన రసాయనాలూ వాడకూడదని, వీటితో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. భావితరాలకు మంచి నేల, ఆరోగ్యం ఇవ్వాలన్నారు. భూమి, గాలి, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు.ప్రజ్వల్ సంస్థ వ్యవసాయంలో రైతులతో పాటు ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, స్థానికంగా ఉన్న వివిధ సంస్థల తో అనుసంధానం చేసుకొని వ్యవసాయ కార్య కలాపాలు చేసుకుంటూ రైతులకు కూలీలకు సహాయపడుతున్నారని చెప్పి వ్యవసాయంలో రసాయనిక ఎరువులు పురుగు మందులు తగ్గించుకోవాలని అన్నారు.భూసార పరిరక్షణ దృష్ట్యా సేంద్రీయ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు.అగ్రికల్చర్ ఆఫీసర్ జగదీష్ మాట్లాడుతూ ప్రజ్వల్ సంస్థ రైతులకు అందిస్తున్న సేవలు గురించి చెప్పుతూ రసానిక పురుగు



మందుల వల్ల మనం తినే ఆహారం తల్లి పాలలో కూడా పురుగుమందు అవశేషాలు ఉంటున్నాయన్నారు కావున రైతులందరూ సాంప్రదాయ సాగు పద్ధతులు వాడుకుంటూ రసాయనిక ఎరువులు క్రిమిసంహారక పురుగు మందులు తగ్గించాలన్నారు. రైతులు అవగాహన లేక అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడుతున్నారు. దీంతో సాగు ఖర్చులు పెరుగుతున్నాయే కానీ ఆశించిన దిగుబడులు రావటం లేదు. విచక్షణారహితంగా రసాయన ఎరువులు వినియోగించటం వల్ల భూసారం దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని గమనించిన రైతులు వినూత్న సాగు పద్ధతులపై దృష్టి పెట్టారు. భూసార పరిరక్షణ దృష్ట్యా సేంద్రియ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు సాగిస్తున్నారు. జీవ నియంత్రణ పద్ధతులకు ప్రాధాన్యత ఇచ్చి సస్యరక్షణ చేపట్టాలి.మాజీ ఎంపీపీ కళావతి నరహరి మాట్లాడుతూ అవసరమైనంత మేరకే నేలను దున్ని నేల కోతను తగ్గించాలి. వ్యవసాయమంటే పాడి-పంట. దీన్ని దృష్టిలో పెట్టుకుని పంటతోపాటు పాడి పశువుల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి.వృక్ష, జంతు సంబంధ వ్యర్థాలను అన్నింటినీ సేంద్రియ ఎరువులుగా మార్చి వినియోగించాలి. అంతర కృషి చేస్తూ సకాలంలో కలుపు తీసి పంటకు తగినంత పోషకాలు అందేటట్టు చూడాలి.జీవన ఎరువుల ప్రాధాన్యత రైతులకు తెలిపి విరివిగా వాడేటట్టు చూడాలి. దీనికి సంబంధించి ప్రభుత్వం కూడా జీవన ఎరువుల ఉత్పత్తి ఎక్కువ చేసి రైతులకు అందజేయాలి.నీటి వనరులను సద్వినియోగం చేస్తూ నేలలోని తేమను పరిరక్షించేందుకు తగిన సేద్య విధానాలను అవలంబించాలి.సస్య రక్షణకు వృక్ష, జంతు సంబంధ మందులు వాడాలి.జీవ నియంత్రణ పద్ధతులకు ప్రాధాన్యత ఇచ్చి సస్యరక్షణ చేపట్టాలి.పంట దిగుబడులు తగ్గకుండా నాణ్యత చెడకుండా ప్రకృతి ప్రసాదిత వనరులు ఉపయోగించుకోవాలి.పత్తి నాణ్యత పెంచాలంటే పత్తి తీసే క్రమంలో జాగ్రత్తలు పాటిస్తూ కాటన్ క్లాత్ బ్యాగ్స్ వాడుకుంటూ తేమ లేకుండా ఆరబెట్టుకొని లూజుగా జిన్నింగ్ మిల్లుకు తరలించుకున్నట్లయితే గిట్టుబాటు ధరలు వస్తాయని చెప్పి కపాస్ కిసాన్ యాప్ గురించి చెప్పి దానిని ఏ విధంగా ఇన్స్టాల్ చేసుకోవాలో వీడియో చూపిస్తూ ఎక్స్ప్లెయిన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సతీష్ కుమార్ ,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు రైతులు జెండర్ కమిటీ సభ్యులు గిసుకొండ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## 30 పడకల ఆసుపత్రి భవనాన్ని విశాలమైన ప్రదేశం లోనే నిర్మించాలి

- బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి మురళి
- బిజెపి గిరిజన మోర్చా వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్



కొత్తగూడ అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రం లోని అంగడి ప్రాంగణం లో నిర్మించ తలపెట్టిన 30 పడకల ఆసుపత్రి భవనాన్ని గతంలో కేటాయించిన ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న స్థలం లోనే నిర్మించాలని బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్రకన్వీనర్,బోడ.నవీన్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు కొత్తగూడ మండల కేంద్రం లో విలేకరుల సమావేశం లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంగడి కేంద్రం యొక్క స్థలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం తగదని దానిని విశాలమైన ప్రాంతం లోనే నిర్మించాలని, భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే విధంగా అన్ని వైద్య సదుపాయాలతో, నాణ్యతతో కూడిన ఆసుపత్రి భవన నిర్మాణం జరగాలని బీజేపీ పార్టీ కోరుకుంటుందని అంతే కానీ అభివృద్ధి కీ మా పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. అలా కాకుండా ఒంటెద్దు పోకడతో ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయతీ పరిధిలో ని అంగడి స్థలాన్ని గ్రామ సభ తీర్మానం లేకుండా, ప్రజలను విచారించకుండా ఆసుపత్రి కు శంకుస్థాపన చెయ్యడం సిగ్గుచేటు అని అన్నారు.ఎవరు అధికార పార్టీ తప్పులను ఎత్తి చూపితె వారిపై భౌతిక దాడులు చెయ్యడం హేయమైన చర్య అని,ఇలాంటి చర్యలను బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఎంపీడీఓ కార్యాలయం పరిధిలోని స్థలం లో ఇతర కార్యాలయాలు నిర్మాణానికి లేని అడ్డంకులు ఈ ఆసుపత్రి నిర్మాణానికి వస్తున్నాయని అని అనడం ఈ ప్రభుత్వం యొక్క అసమర్ధతకు నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి,వజ్జ రవి, బీజేపీ సీనియర్ నాయకులు పొడిశెట్టి రవీందర్, గుగులోత్ స్వామి నాయక్, గుగులోత్ రూప్లా నాయక్,చేవ్వ రాంచందర్,బాధవత్ లక్ష్మణ్ నాయక్,బోడ సుమన్ నాయక్,పుల్స భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దారిని పునరుద్ధరించాలి

- పరకాల ఆర్డిఓ డాక్టర్ కే. నారాయణ కు వినతి పత్రం అందజేసిన సంబంధిత రైతులు




ఆత్మకూరు అక్టోబరు 23, మేజర్ న్యూస్ (సూర్య):గురువారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు గ్రామ రైతులు 40 సంవత్సరాల నుండి మా తండ్రులు తాతలు నడిచిన దారిని నేడు మూసినారు దానిని పునరుద్ధరించాలని ఆత్మకూరు తహసిల్దారు కార్యాలయంలోని తహసీల్దారు ఎన్. జగన్ మోహన్ రెడ్డి డిప్యూటీ తహసిల్దారు ఎల్. భాస్కరమూర్తి సమక్షంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె. నారాయణ కు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే గుడెప్పాడు గ్రామ రైతుల కు ఆత్మకూరు రెవెన్యూ గ్రామ పరిధిలో వ్యవసాయ భూములు కలవు. గత 40 సంవత్సరాలుగా సదరు వ్యవసాయ భూములకు వెళ్లే దారిని చుట్టుపక్కల రైతులు మూసివేసినట్టు ప్రస్తుతము 2025 ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా దారిని పునరుద్ధరించాలని రైతులు వెంబటి ఐలయ్య, వెంబటి దేవరాజు, వంగర సమ్మయ్య ,చిదురాల శ్రీనివాసరెడ్డి ,పల్లెబోయిన రాజేందర్, పల్లెబోయిన భాస్కరు ,వెంబటి మొగిలి తదితర రైతులు ఆర్డీవో డాక్టర్ కే .నారాయణ కు వినతిపత్రం అందజేశారు.

# కెసిఆర్ పాలనలోనే అభివృద్ధి సంక్షేమం

- బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి
- భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఆసుపత్రి నిర్మించాలి
- కొత్తగూడ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్



కొత్తగూడ అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కొత్తగూడ మండల కేంద్రానికి రెవెన్యూ భూమి అవసరమని గుర్తించి 15 ఎకరాల భూమిని రెవెన్యూకు సమాకూర్చి గత ప్రభుత్వంలో రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో జాయింట్ సర్వే చేయించి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఆ క్రమంలోనే ఎంపీడీవో కార్యాలయాన్ని కూడా నిర్మాణం చేసుకొని రెండోసారి అధికారం వచ్చాక ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన రైతు వేదిక కూడా మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసుకున్నాం. అప్పుడు రానీ ఫారెస్ట్ అభ్యంతరాలు ఇప్పుడు ఎలా వస్తున్నాయని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. గత పది సంవత్సరాలలో కొత్తగూడ మండలానికి 30 కోట్లతో ఏకలవ్య స్కూల్ మంజూరు చేసి తరగతులు ప్రారంభించి, ఏజెన్సీ ప్రాంతానికి వన్నె తెచ్చామని మండలానికి కోటి రూపాయలతో పోలీస్ స్టేషన్ నిర్మాణం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, నూతన మండల గంగారం తో పాటు నూతన గ్రామ పంచాయతీలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30 పడకల ఆసుపత్రి మంజూరుకు కృషి చేసి మండల ప్రజల కల నిజం చేసింది బిఆర్ఎస్ పార్టీయే అని అన్నారు. అనువైన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నీ అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలని డాక్టర్ మాలోతూ రవీందర్ మూడు ఎకరాల స్థలంలో నిర్మించాలని అడుగుతే అతనిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరికాదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆస్పత్రి కోసం ఫారెస్ట్ రెవెన్యూ అధికారులతో పిలిపించి జాయింట్ సర్వే చేసి మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది. మూడెకరాల స్థలాన్ని బూచిక చూపెట్టి కాంగ్రెస్ నాయకులు కబ్జా చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. మండల ప్రజలకు అవసరపడే అంగడిని ఆసుపత్రికి కేటాయిస్తే భవిష్యత్తులో గ్రామపంచాయతీ కి వచ్చే రెవెన్యూ ఆదాయం కోల్పోతుంది అనిఅన్నారు. గతంలో కేటాయించిన మూడెకరాల స్థలంలో ఆస్పత్రికి కేటాయిస్తే మండల ప్రజలకు అనుకూలంగా ఉంటుంది ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేశామని, ఇంటింటికి నల్ల కలెక్షన్లు ఇచ్చామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చామని దాంతోపాటు రైతుబంధు కూడా ఇచ్చింది కేసీఆర్ అని కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అభివృద్ధి చేశామో లేదో మండల ప్రజలకు తెలుసునని కాంగ్రెస్ నాయకులకు చెప్పాల్సిన అవసరం లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్ మాజీ సర్పంచ్ లు భూపతి తిరుపతి ,బానోతు సుగుణ కిషన్ నాయక్ అజ్మీర రజిత రమేష్ నాయక్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య బానోతు రవీందర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ గూగులోతు వ రాములు నాయక్ అజ్మీర రాజన్న జిమ్మిడి వెంకటేశ్వర్లు లంకలపల్లి శ్రీను యాదవ్ దూది కట్ల శ్రీనివాస్ ఆవుల రమేష్ స్పష్టం ఎల్లయ్య చెన్నూరి దేవేందర్ బొల్లు శ్రీను మాలోతు వీరన్న సంగి శివ కల్తి వీరస్వామి బానోతు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పత్రికల స్వేచ్ఛను హరించటం సరైనది కాదు

- టియుడబ్ల్యుజె 143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను హరించటం సరైనది కాదని టీయూడబ్ల్యూజే 143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య పేర్కొన్నారు. నమస్తే తెలంగాణ వరంగల్ యూనిట్ ఆఫీస్ పైన కొంతమంది వ్యక్తులు కావాలని ఉద్దేశపూరితంగా దాడి చేయుటకు ప్రయత్నించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో టియు డబ్ల్యూ జె 143, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు తెలియజేసే విధంగా పత్రికలు ప్రధాన పాత్ర వహించటం జరుగుతుందని పేర్కొన్నారు. వరంగల్ కు చెందిన కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు దానిని జీర్ణించుకోలేక నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం పై దాడికి యత్నం చేశారని దీనిని ప్రజాస్వామిక వాదులు మేధావులు తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అనేకచోట్ల జర్నలిస్టుల పైన దాడులను కొనసాగిస్తున్నదని దీనిని వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ దాడి చేయటానికి ప్రయత్నం చేసిన వ్యక్తుల పైన వెంటనే పోలీసులు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ఇలాంటి దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు రాజు, రాచూరి లక్ష్మణ్ ,హనుమాన్ల రామకృష్ణారెడ్డి, కరుణాకర్, వెంకన్న సత్యం,దేవేందర్, శ్రీనివాస్ కుమారు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమకారుల అరెస్ట్

## అక్రమ అరెస్ట్ లతో బిసి ఉద్యమాన్ని ఆపలేరు చిర్ర వీరస్వామి



లింగాలఘణపూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : బీసీ రిజర్వేషన్ సాధనకోసం ఉద్యమిస్తున్న రాజ్ భవన్ ముట్టడిలో భాగంగా ఈరోజు ఉదయం 5గం లకు జనగామ బిసి నాయకులు బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి ని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి లింగాలఘణపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశం లేదని అందుకే ముందస్తు అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని అన్నారు, బీసీ ఉద్యమాన్ని అనగ తొక్కాలని చూస్తే బీసీ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ,కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీసుకు వచ్చిన జీవో బలహీనమైనది,అందువల్లనే అగ్రకులాల వాళ్లు పిటిషన్ వేస్తే హైకోర్టు స్టే విధించిందని బీసీల అందరిని అవమానించడం అని మద్రాస్ తరహాలో బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ బిల్లును ఆమోదించాలని దానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా అన్ని రంగాల్లో వెనకబడ్డారు నష్టపోయారని మేమెంతో మాకు అంత వాటా కావాలని రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతంచట్టబద్ధత రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాలని అదేవిధంగా పార్లమెంట్లో కూడా 50 శాతం బీసీ బిల్లు పెట్టి ఆమోదించాలని అదేవిధంగా బీసీల అందరికీ జనాభా దామాషా ప్రకారం విద్యలో వైద్యలో ఉపాధిలో అన్ని రంగాల్లో సమాన వాట కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది,

# సకల ధాన్య సంగ్రహణ సహిత నగరోత్సవం



- శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వైభవంగా ఉత్సవం

పరకాల, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ సూర్య : సకల ధాన్య సంగ్రహణ సహిత నగర మహోత్సవాన్ని పుర ప్రముఖులు ,భక్తులు విజయవంతం చేయాలని బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ, మహా రుద్ర యాగ కమిటీ అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్, కుంకుమ మహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు అన్నారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పరకాల పట్టణంలో భక్తిభావాన్ని, సాంప్రదాయ విలువలను ఇనుమడింపజేస్తూ శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సకల ధాన్య సంగ్రహణ సహిత నగరోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ మాట్లాడుతూ 25 వ తేదీ శనివారము ఉదయం 5 గంటల 30 నిమిషాలకు దేవస్థానం నుంచి ఈ ఉత్సవం ప్రారంభమవుతుందని ధాన్య సంగ్రహణ సహిత నగరోత్సవం మూడు రోజుల పాటు, అనగా శని, ఆది, సోమవారాలలో పరకాల పట్టణంలోని ప్రతి వీధిలో పర్యటించనుందన్నారు. భక్తులందరూ ఈ మహోత్సవాన్ని సాధారంగా ఆహ్వానించి తమకు కలిగిన ధాన్యాన్ని తోచినంత అందించాలన్నారు. భక్తులకు అపూర్వ అవకాశం: ఈ ఉత్సవంలో భాగంగా ధాన్య సంగ్రహణ వాహనం ప్రతి వీధిలో భక్తుల ఇళ్ల సమీపానికి చేరుకోనుంది. కావున పట్టణంలోని భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఇంటి నుండి స్వయంగా ధాన్యమును సమర్పించి, శ్రీకుంకుమేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం కమిటీ కోరింది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు,మహా రుద్రయ్యాగా కమిటీ అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్ తెలిపారు. సమావేశం లో మహారుద్ర యాగ కమిటీ కో కన్వీనర్ ఆముదాలపల్లి అశోక్, కుంకుమ మహేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ తోట రవి,రుద్ర యాగ కమిటీ సభ్యులు అనిల్ రామన్న, రవి పాల్గొన్నారు.

